
## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



2లో





# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04, మార్చి 2026 | 16 పేజీలు


## ఆగంలో అంగన్వాడి వ్యవస్థ





# అవినీతి మాయ

### పనికి ఓ రేటు అడుగుకో అవినీతి

- ఆగంలో అంగన్వాడి వ్యవస్థ
- మితిమీరిన అక్రమ వసూళ్లు
- పెంచిపోసిస్తున్న కొందరు వ్యక్తులు
- అక్రమవాసులపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- జిల్లాలో చర్చనీయాంసంగా మారిన వసూళ్ల దందా
- విచారణలో తేలనున్న అవినీతి బాగోతం

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహా రంతో పాటు సక్రమమైన విద్యను అందించడానికి ప్రత్యేక కార్యాచరణాలు రూపొందిస్తున్నప్పటికీ కొందరు అవినీతిపరులచే స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రతిష్ట ఫాలు అవుతుంది. జగిత్యాల జిల్లాలో ఐసిడిఎస్, ప్రాజెక్టులు నాలుగు ఉన్నాయి. జగిత్యాల,మల్యాల, మెట్పల్లి, ధర్మపురి ఉన్నాయి. కాగా మొత్తం అంగన్వాడి కేంద్రాలు 1065 కాగా అందులో 1037 ప్రధాన అంగన్వాడి కేంద్రాలు, 28 మినీ అంగన్వాడి కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. జగిత్యాల ప్రాజెక్టులో 307 కేంద్రాలు, మల్యాల ప్రాజెక్టులో 227, మెట్టుపల్లి ప్రాజెక్టులో 312, ధర్మపురి ప్రాజెక్టులో 227 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యం పోషకాహార లోపం, శిశు ప్రసూతి మరణాలు తగ్గించడం కోసం కావలసిన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేసినారు.



2లో

## చంద్రగ్రహణంతో కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

బుధవారం ఉదయం నుండి ఆలయంలో ఆర్జిత సేవలు, దర్శనాలు

మల్యాల, ప్రభాతవార్త : చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 7:30కి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని స్థానిక అర్చకులు పూజలు జరిపిన అనంతరం ద్వార బంధనం చేశారు, అయితే మంగళవారం రాత్రి 7:30కి ఆలయ సంప్రోక్షణ, పుణ్యాహవాచనం, తిరుమంజనం కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, బుధవారం ఉదయం నుండి ఆలయంలోకి భక్తులకు అనుమ తిస్తారు,

## అలంకరణ ప్రాయంగా కొత్త రేషన్ కార్డులు..

### ప్రభుత్వ పథకాలకు పనికిరాని కొత్త రేషన్ కార్డులు

### పాత రేషన్ కార్డులో ఆధార్ లింక్ తో ప్రభుత్వ పథకాలకు దూరం




ప్రభాతవార్త కోనరావుపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆచరణ లో లబ్దిదారులు ఇబ్బ ందులకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసి, చేతికికార్డు వస్తే తమకు పథకాలు అందుతాయని, ఆశపడ్డ సామాన్యుడికి ఈ ప్రభుత్వం కేవలం బియ్యం కార్డు ను మాత్రమే మిగిల్చింది. కొత్తగా కార్డులు ఇచ్చామన్న ఆర్భాటంతప్ప, ఆ కార్డుతో అందాల్సిన అసలైన ప్రభుత్వ పథకాలుమాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి.

2లో

# రచ్చకెక్కిన అవినీతి

**ఆగంలో అంగన్వాడి వ్యవస్థ**

**పనికి ఓ రేటు అడుగు కో అవినీతి**

**మితిమీరిన అక్రమ వసూళ్లు**

**పెంచిపోసిస్తున్న కొందరు వ్యక్తులు**

**అక్రమవాసులపై కలెక్టర్ కు ఫిర్యాదు**

**జిల్లాలో చర్చనీయాంసంగా మారిన వసూళ్ల దందా**

**విచారణలో తేలనున్న అవినీతి బాగోతం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ శిశు సంక్షేమ శాఖను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారంతో పాటు సక్రమమైన విద్యను అందించడానికి ప్రత్యేక కార్యాచరణాలు రూపొందిస్తున్నప్పటికీ కొందరు అవినీతిపరులచే శ్రీ శిశు సంక్షేమ శాఖ ప్రతిష్ట ఫాలు అవుతుంది. జగిత్యాల జిల్లాలో ఐసిడిఎస్, ప్రాజెక్టులు నాలుగు ఉన్నాయి. అందులో జగిత్యాల మల్యాల మెట్పల్లి, ధర్మపురి ఉన్నాయి. కాగా మొత్తం అంగన్వాడి కేంద్రాలు 1065 కాగా అందులో 10 37 ప్రధాన అంగన్వాడి కేంద్రాలు కాగా 28 మినీ అంగన్వాడి కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. ఇందులో జగిత్యాల ప్రాజెక్టులో 307 కేంద్రాలు కాగా మల్యాల ప్రాజెక్టులో 227 మెట్టుపల్లి ప్రాజెక్టులో 312 ధర్మపురి ప్రాజెక్టులో 227 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ అంగన్వాడి కేంద్రాల ప్రధాన లక్ష్యం పోషకాహార లోపం శిశు ప్రసూతి మరణాలు తగ్గించడం కోసం కావలసిన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేసినారు. కాగా జిల్లాలో కొన్ని అంగన్వాడి కేంద్రాలలో కొందరు వారి అవసరాల మేరకే విధులు నిర్వహిస్తూ, అవి నీతికి పడుతున్నట్లు పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాగా అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు 1000 మంది పనిచేస్తుండగా, ఆయాలు 730 మంది పనిచేస్తున్నారు. అలాగే 0.5 సంవత్సరాల లోపు పిల్లలు 35 వేల మందికి పౌష్టికాహారంతో పాటు విద్యను అందిస్తున్నారు. అలాగే తల్లులు గర్భిణీలు సుమారు 11,500 మందికి పౌష్టికాహారంతో పాటు వైద్య సూచనలు అందిస్తూ ఉంటారు. కాగా కొన్ని కేంద్రాలలో సక్రమంగా నడుస్తున్నప్పటికీ మరికెన్ని కేంద్రాలలో నిబంధనలు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ పనికో రేటు అడుగుకో అవినీతి చందాన మారినట్లు జిల్లాలో ఆ శాఖ వర్గాలే ఆరోపిస్తున్నాయి. జిల్లాలో జరుగుతున్న అవినీతి బాగోతాన్ని ఇటీవలే ఏఐటీయూసీ నేత వెన్న మహేష్ గత నెల 27న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేయడంతో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది.

**అవినీతి జరుగుతుంది ఇలా.....**

జిల్లాలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిడిపిఓలు అవివిధ పేర్లతో ఒక్కొక్క సెంటర్




నుంచి నెలకు పదివేల చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు లో ఉన్నది. ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ నుండి ఇంత ఇవ్వాల్సిందేనని రేటు నిర్ణయించి ఒత్తిడి చేస్తున్నారు. గత వేసవి సెలవుల సమయంలో జీతాలు వచ్చాయని ప్రతి సెంటర్ నుంచి అంగన్వాడీ టీచర్ వద్ద వెయ్యి రూపాయలు ఆయా వద్ద 500 రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు అలాగే ప్రభుత్వం చెల్లించిన రూపాయలు పన్నెండు వేల బిల్లులపై ప్రతి బిల్లుకు రూపాయలు 2000 చొప్పున వసూలు చేసినట్లు తను కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత అక్టోబర్ మాసంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం పేరుతో ఒక్కొక్క సెంటర్ నుంచి రూపాయలు 1500 చొప్పున దసరా మామూలు వసూలు చేసినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జనవరి 1న బహుమతుల పేరుతో ఒక్కొక్క కేంద్రం నుంచి రూపాలు 1000 చొప్పున వసూలు చేసినట్లు తన ఫిర్యాదులు వెల్లడించారు. కాగా సూపర్వైజర్ గా జిల్లాలో ఒకచోట పని చేస్తున్న మహిళ అధికారునికి నిర్ణీత అర్హతలు లేకున్నా సిడిపిఓ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం పట్ల అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా జిల్లా కేంద్రానికి చెందిన ఓ జిల్లా స్థాయి అధికారి ఇటీవల తన కూతురు పెళ్లి పేరుట జగిత్యాల ప్రాజెక్టు నుంచి రూపాయలు 10 లక్షలు ధర్మపురి ప్రాజెక్టు నుంచి రూపాయలు 5 లక్షలు టార్గెట్గా విధించి వసూలు చేసినట్లు తన ఫిర్యాదుల పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వని సిబ్బందిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ఫిర్యాదులు పేర్కొన్నారు

**కలకలం లేపిన వసూళ్లు....**

జిల్లాలో శ్రీ శిశు సంక్షేమ శాఖ లో అవినీతి బాగోతం వెలుగులోకి రావడం కలకలం లేపింది సమీకృత కలెక్టరేట్ లోని వివిధ శాఖలు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అధికారులు ఈ వ్యవహారంపై గుసగుసలాడు కుంటున్నారు. జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా ఓ అధికారి విచ్చలవిడిగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి అధికారుల విచారణ స్రీశిశు సంక్షేమ శాఖకు చెందిన ఓ అధికారి అవినీతి అక్రమాల వ్యవహారంపై జిల్లా ఉన్నత అధికారులు దృష్టి సారించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా కలెక్టర్ సత్యప్రసాద్కు అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత వ్యవహారంపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం అధికారుల విచారణలో నిజా నిజాలు తేలాల్సి ఉంది.



# చంద్రగ్రహణంతో కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

**బుధవారం ఉదయం నుండి ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు**

**మల్యాల,/ ప్రభాతవార్త** చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 7:30 కి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని స్థానిక అర్చకులు పూజలు జరిపిన అనంతరం ద్వార బంధనం చేశారు, అయితే మంగళవారం రాత్రి 7:30కి ఆలయ సంప్రోక్షణ, పుణ్యాహవాచనం, తిరుమంజనం కార్యక్రమాలు నిర్వహించి నప్పటికీ, బుధవారం ఉదయం నుండి ఆలయంలోకి భక్తులకు అనుమ తిస్తారు, అంతేకాకుండా యధావిధిగా ఆలయంలో నిత్యం జరిగే సేవా కార్యక్రమాలతో పాటు ఆర్జిత సేవలు కూడా యధావిధిగా అమలులోకి వస్తాయి, చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేయడంతో, ఎప్పుడు రద్దీగా ఉండే ఆలయ పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి, కాగా, అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్, సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే భద్రత చర్యలో భాగంగా విధులు నిర్వహించారు,

# అలంకరణ ప్రయంగా కొత్త రేషన్ కార్డులు..

**ప్రభుత్వ పథకాలకు పనికిరాని కొత్త రేషన్ కార్డులు**

**పాత రేషన్ కార్డులో ఆధార్ లింక్ తో ప్రభుత్వ పథకాలకు దూరం**




**ప్రభాతవార్త కోనరావుపేట** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆచరణలో లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసి, చేతికికార్డు వస్తే తమకు పథకాలు అందుతాయని, ఆశపడ్డ సామాన్యుడికి ఈ ప్రభుత్వం కేవలం బియ్యం కార్డు ను మాత్రమే మిగిల్చింది. కొత్తగా కార్డులు ఇచ్చామన్న ఆర్భాటంతప్ప, ఆ కార్డుతో అందాల్సిన అసలైన ప్రభుత్వ పథకాలుమాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతున్న ప్రజా పాలన ఆచరణలో కొత్త కార్డుదారులకు చేదు అనుభవాన్ని మిగులుస్తోంది.సాంకేతిక సమస్యలు పథకాలకు గండిప్రభుత్వం కొత్తగా కార్డులు మంజూరు చేసినప్పటికీ,సాంకేతిక కారణాలు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయి. కొత్త రేషన్ కార్డ్స్ పొందిన చాలా మంది గతంలో పాత రేషన్ కార్డుల్లో (తల్లిదండ్రుల లేదా ఉమ్మడి కుటుంబాల కార్డుల్లో) సభ్యులుగా ఉన్నారు. గతంలో వీరు పాత కార్డుల ద్వారానే ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్నారు. అప్పట్లో ఆధార్ నంబర్లు పాత కార్డుతో అనుసంధానమై ఉండటంతో, ప్రభుత్వ డేటాబేస్ లో వారు పాత రేషన్ కార్డు లబ్ధిదారులుగానే రికార్డ్ అయ్యారు. ఇప్పుడు కొత్తగా విడిపోయి సపరేట్ కార్డు తీసుకున్నా, ఆధార్ డేటా పాత దరఖాస్తుతో ఫీడ్ అయి ఉండటంతో, కొత్త కార్డుపై గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు వర్తించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రేషన్ తప్ప పథకాలు శూన్యంగతంలో పాత కార్డుల్లో ఉన్నప్పుడు బియ్యంవచ్చేవి. ఇప్పుడు విడిపోయి కొత్త కార్డు తీసుకున్నా అవే బియ్యం వస్తున్నాయి తప్ప ప్రభుత్వం కొత్తగా ఇచ్చే గృహజ్యోతి (ఉచిత విద్యుత్) గ్యాస్ సబ్సిడీ వంటి పథకా లప్రయోజనం కలగడం లేదు అని లబ్ధిదారులు వాపోతున్నారు. రేషన్ కార్డులు కేవలం బియ్యం కార్డులుగానే మిగిలిపోతున్నాయని, పథకాల అమలులో నిరుపేదలను మోసం చేస్తుందని విమర్శలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఆరు గ్యారెంటీలలో భాగంగా వచ్చే ప్రభుత్వ పథకాలు కొత్తగా రేషన్ కార్డ్ పొందిన తమకు వర్తించవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొత్త కార్డులు వచ్చాయని సంతోషం కరువాయే.కొత్త కార్డులు వచ్చిన వారు సంతోషంతో ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటే, ఇప్పటికే మీ డేటా వేరే కార్డ్ కు అనుసంధానమయ్యిందని, సాంకేతిక సమస్యలు ఉన్నాయని అనే సమాధానాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి కుటుంబానికి అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో కొత్త రేషన్ కార్డుల జారీ కేవలం పేరుకే పరిమితమై, పేదల ఆశలు నీరుగారిపోతాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో హోళీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోళీ వేడుకలు నిర్వహించడం జరిగింది. హోళీ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోళీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుజ్జులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అనారోగ్య కారణాలతో హైదరాబాద్లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు.రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రితో పాటు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్,మాజీ మంత్రి జి.రాజేశం గౌడ్,మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ఆసుపత్రిని సందర్శించి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నేతలు నిమ్స్ వైద్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రామకృష్ణారెడ్డికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని, ఆయనకు అవసరమైన అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య బృందానికి సూచించారు.ప్రజా సేవలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన త్వరగా కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని వారు కోరుకున్నారు.



# అదృశ్యమైన మహిళ శవమై తేలింది

**మృతదేహం అప్పగించాలంటు రోడ్డుపై బైఠాయించిన బంధువులు**

**సీఐ వెంకటేశ్వర్లు రాకతో విరమణ**

రుద్రంగి ప్రభాత వార్త :





రుద్రంగి గ్రామానికి చెందిన బాదనవేణి కావ్య గత నెల 19వ తేదిన అదృశ్యమై పెద్దపల్లి జిల్లా జులాపల్లి కుమ్మరికుంట కెనాల్ శవమై తేలింది. మృతదేహం అప్పగించకుండా మృతురాలి దుస్తులు మాత్రమే చూపించారని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. కాసేపు ఉద్రిక్తత వాతవారణం ఏర్పడింది. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి బంధువులకు నచ్చుజెప్పి ధర్నా విరమింపజేసారు. సీఐ వివరాల ప్రకారం రుద్రంగి మండలకేంద్రనికి చెందిన బాధనవేణి కావ్య అనే మహిళ పిబ్రవరి 20న ఇంట్లో నుండి వెళ్ళిపోయిందని తమ్ముడు ఆకుల మహేష్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమెదు చేశామని, సోమవారం పెద్దపల్లి జిల్లా జులాపల్లి కుమ్మరి కుంట కెనాల్ వద్ద గుర్తు తెలియని మహిళ మృత దేహం లభించడంతో కావ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, కుటంబ సభ్యులు మృతదేహం ఒంటిపై ఉన్న దుస్తులు చూసి కావ్య గా గుర్తించారన్నారు. ఇదిలా ఉండగా కావ్య మృతదేహంపై ఉన్న దుస్తులే చూయించారని మృతదేహాన్ని మాకు అప్పగించకుండా పోలీసులే ఖననం చేశారని, మొదటినుంచి కేసును సరిగ్గా దర్యాప్తు చేయలేదని ఆరోపిస్తూ కన్నీరుమున్నీరయ్యారు. కనీసం మృతదేహాన్ని అప్పగించాలని సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తామని రోధిస్తుండంతో పలువురిని కంటతడి పెట్టించింది. క్షేమంగా తిరిగి వస్తది అనుకున్న తల్లి శవమై కనిపించడంతో కావ్య కొడుకులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

మల్యాల /ప్రభాతవార్త:

మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ కు చెందిన రజాక్ (50) అనే వ్యక్తి ఓ మైనర్ బాలిక అత్యాచార సంఘటనలో మంగళవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తోపాటు 15వేల జరిమానా, బాధిత బాలికకు మూడు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, 2022 సంవత్సరంలో మల్యాల పోలీస్స్టేషన్లో అత్యాచార ఘటనపై నిందితుడిపై అప్పటి సీఐ రమణమూర్తి ఫోక్సో యాక్ట్ పై నమోదు చేశారు, ఈ కేసులో ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా విచారించిన అనంతరం న్యాయమూర్తి రత్న ప్రభావతి నిందితుడికి ఈ శిక్షను తీర్పునిచ్చినట్లు తెలిపారు, కాగా, ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంతో కేసు దర్యాప్తు కృషిచేసిన పిపి రామకృష్ణారావు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రమణమూర్తి, సి ఎం ఎస్, ఎస్ ఐ శ్రీకాంత్ , కానిస్టేబుల్ సాగర్, శ్రీధర్, కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు, సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ పేర్కొన్నారు.

## అంతర్గంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన లంబ గంగాధర్ తల్లి మరణించగా, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్వారి కుటుంబాన్ని పరామర్శించారు. మంగళవారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గంగాధర్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్యాల క్రాస్ రోడ్ వద్ద వరుస దొంగతనాలు

మల్యాల/ ప్రభాతవార్త:

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం అర్ధరాత్రి పలు దుకాణాలలో వరుసగా దొంగతనాలకు జరిగాయి, దుండగులు క్రాస్ రోడ్ వద్ద ఇంటి భోజనం హోటల్, చిచ్చా చాయ్ టీ షాప్, చిన్న మురళి కి చెందిన పాన్ షాప్, లక్కీ క్రికెట్ బాక్స్ కార్యాలయంలోకి దుండగులు ప్రవేశించి నగదు, పాన్ షాప్ సామాగ్రి ఎత్తుకెళ్లారు, అంతేకాకుండా భూదారపు జితేందర్ కు చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ టీ ఎస్ 02 ఈ బీ 0102 నెంబర్ గల బైక్ కూడా ఎత్తుకెళ్లారు, ఈ మేరకు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## బుగ్గ అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

**వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ పిలుపు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా అటవీ అధికారి ఆదేశాల మేరకు, బుగ్గ అటవీ ప్రాంతంలో భారీ ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి ఎఫ‌ఆరఓ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తక్కల్లపల్లి సెక్షన్‌లోని కంపార్ట్‌మెంట్ నెం. 707లో అటవీ సిబ్బంది ఈ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అడవుల్లో పేరుకుపోయే ప్లాస్టిక్ వ్యర్థాలు వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలను స్వచ్ఛంగా ఉంచినప్పుడే వన్యప్రాణులు సురక్షి తంగా జీవించగలవని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు దేవదాస్, స్వాతి, కొమురయ్య, ఎఫ్.ఎస్.ఓలు మంగిలాల్, సతీష్, వాయుకుమార్, బీట్ అధికారులు మేఘరాజ్, వరప్రసాద్, శ్రావంతి, అక్తర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని సుమంగళి గార్డెన్ లో ఈనెల 8 ఆదివారం నా జరిగే శ్రీ శ్రీ శ్రీ నంబి వేణుగోపాల చార్య కౌశిక మనుమడు వివాహ మహోత్సవానికి ఆహ్వాన పత్రిక ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి అందజేశారు.

## ఆలయాల తాత్కాలిక మూసివేత

**మంగపేట మార్చి3, ప్రభాత వార్త.** మంగపేట మండలం లోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, కమలాపురం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీసీతారామ చంద్రస్వామి, హనుమాన్ టెంపుల్, లక్ష్మీగణపతి గుడి, రాజపేట లక్ష్మీ మ్మపురం లో శ్రీనాగులమ్మ ఆలయం, మండలం. ములుగు జిల్లా బోరునర్సాపురం శ్రీ కోదండ రామాలయం, టైమ్మంపేట, కొత్తపేట, అఖినేపల్లి మల్లారం, రాజుపేట ఒడగూడెం, పాలాయిగూడెం గ్రామాల్లోని ఆలయాలల్లో చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు.

## నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో యువ సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువ సింగరేణి కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జీఎం కాలనీలో చోటుచేసుకుంది. గోదావరిఖని వన్ టౌన్ ఎసఐ పి. రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మిగన బోయిన భార్గవ్ (28) తన అన్న మరణాంతరం కారుణ్య నియామకం కింద రెండేళ్ల క్రితం సింగరేణిలో ఉద్యోగం పొందాడు. అయితే, భూగర్భ గనిలో విధులు నిర్వహించలేక ఇంటి వద్దే ఉంటున్న భార్గవ్, కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆర్థిక సమస్యల నుండి బయటపడలేక తన ఇంట్లోని ఇనుప రాడ్డుకు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి తల్లి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసిన కమలాపూర్ పోలీసులు

కమలాపూర్: ప్రభాతవార్త:



కమలాపూర్ పోలీసులు అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. కమలాపూర్ మండలం గోపాల్పూర్ వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నటు వంటి బత్తిని వానిపల్లి కి చెందిన సంఘ నవీన్, గూడూరు సుదర్శన్ లకు చెందిన రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు.ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి, వారిని ఎమ్మార్వో దగ్గర బైండోవర్ చేయడం జరుగుతుందని కమలాపూర్ సిఐ నవీన్ తెలిపారు. బైండోవర్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ నవీన్ తెలిపారు.అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని, దీనికి సంబంధించి తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## మల్యాల లక్కీ బాక్స్ క్రికెట్ ఆఫీసులో దొంగతనం

మల్యాల/ ప్రభాతవార్త:



మల్యాల క్రాస్ రోడ్డు వద్ద క్రికెట్ అభిమానుల కోసం ఆధునిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన లక్కీ బాక్స్ క్రికెట్ కు చెందిన ఆఫీసు గదిలో సోమవారం అర్ధ రాత్రి దొంగతనం జరిగింది, గుర్తు తెలియని వ్యక్తి ఆఫీసు గది తాళాలు పగలగొట్టి, అందులో చొరబడి కౌంటర్ తెరిచి అందులోని నగదును ఎత్తుకెళ్లారు, కాగా, అగంతకుడు చొరబడిన సంఘటన సంబంధిం చిన దృశ్యాలన్ని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి, ఈ సంఘటనపై మంగళవారం పోలీసులకు సమాచారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు,

## హైదారాబాద్‌లో చొప్పదండి వాసి గుండేటి విజయ్ మృతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన గుండేటి విజయ్ ఉపాది నిమిత్తం హైద్రాబాద్ వెళ్లి కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ రోజు ఉదయం 11 గంటలకు వ్యక్తిగత పని మీద బైక్ పై బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తూ ఆర్.టీ.సీ బస్సు ఢీకొని తీవ్రగాయాలు అయ్యి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు.మృతుడికి భార్య రజిత,ఇద్దరు పిల్లలు ఉన్నారు.విజయ్ మృతి తో చొప్పదండి ఇందిరా నగర్ కాలనీ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**నెక్కొండ, మార్చి 3, ప్రభాతవార్త**

నెక్కొండకి చెందిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి కొల్లి వెంకటరమణ రెడ్డి అనారోగ్య రిత్య మృతిచెందగా వారి పార్థివ దేహన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ సందర్శించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికలా సారంగపని ,మడిపెల్లి మాజీ సర్పంచ్ బానోతు బాలాజీ నాయక్,ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరి గిరగాని శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా హోలీ వేడుకలు





**చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త**

హోలీ పర్వదిన వేడుకలు మండలంలో మంగళవారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని గ్రామాల్లో ఉదయం నుండి సందడి నెలకొంది చిన్న పెద్ద అనే వయోభేదం లేకుండా ప్రజలు ఆనందోత్సవాలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింత కొట్టారు.

## సంజీవని ఆశ్రమంలో అన్నదానం



**నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త**

కోడెం కట్టమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా సంజీవని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని కోడెం కనకయ్య సతీమణి కోడెం కట్టమ్మ 5వ వర్ధంతి సందర్భంగా వారి ద్వితీయ కుమారుడు కోడం సారంగపాణి సునీత దంపతులు సంజీవిని ఆశ్రమంలో ఆర్థిక సహాయం తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్, ఆశ్రమ బాధ్యులు డాక్టర్ అర్చన పెల్లి మోహన్ రావు, ఆశ్రమ సిబ్బంది,ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య యత్నం

**చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త**

భూ తగాదా విషయంలో కేసు నమోదు కాగా రిమాండ్‌కు తరలిస్తారనే కారణంతో మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడిని ఘటన చెన్నారావుపేట మండల కేంద్రం ఈర్య తండాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈర్య తండాకు చెందిన అజ్మీర రాధన్, రవి అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూమి విషయంలో తగాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ చేసినా కుదరకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అన్నదమ్ముల కుటుంబీకులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్‌రెడ్డి ఇరు వర్గాలపై కేసు నమోదు చేశారు. రాధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవి భార్య కవితపై కూడా కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్ ప్రకారం రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## దేవాలయంలో మహా పూర్ణాహుతి



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ సప్తమ దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామ్ ఆచార్యుల వైదిక నిర్వహణలో నిత్యారాధన నిత్యోపాసన మహా పూర్ణాహుతి చేపట్టారు. అనంతరం గ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, రమణాచార్యులు, వరుణ్, వాసుదేవాచార్యులు, నచికేతనాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీ పెరంబదూరి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి, సుభద్ర దంపతులు, కుమారుడు బూరుగు తిరుమల్ గౌడ్, గాయత్రి, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు, కోటగిరి మహేష్, చిలుక గంగాధర్, భూమయ్య, సతీష్, రమణ, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కట్లకుంట గ్రామంలోని మసీదు ప్రాంగణంలో మసీదు కమిటీ సభ్యులు మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కమల్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన గొప్ప ఉద్యమం అని, ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ ఈ కార్యక్రమం ప్రారంభించారని, పచ్చదనాన్ని పెంచడానికి, మానవ మనుగడకు అవసరమైన స్వచ్ఛమైన ఆక్సిజన్ కోసం మొక్కలు నాటడాన్ని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తుందన్నారు. ఇప్పటి వరకు 20 కోట్లకు పైగా మొక్కలు నాటారని, ఈ చాలెంజ్, దేశవ్యాప్తంగా హరితసేనతో కలిసి పచ్చని దేశ నిర్మాణానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన రాష్ట్ర కోఆర్డినేటర్ కమల్ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నమాధవ్ గోపిరాజ్, ఉపాధ్యక్షులు ఏండి రహీం, జిల్లా సలహాదారు అబ్దుల్ మజీద్, మసీదు కమిటీ అధ్యక్షులు సాదిక్, ఉపాధ్యక్షులు జవీద్ హోలీ, బి.ఆర్.ఎస్ మాజీ కోఆప్షన్ షేక్ హైమద్, మాజీ ఎంపిటిసి పన్నాల రాజేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నూతి భూమయ్య, మూగల నరేందర్, బిరుదురాజు అశోక్ రాజు మసీదు కమిటీ సభ్యులు మసూద్, నసిర్, సలీం, ఏజెంట్ హైమద్, సయ్యద్ ముక్తార్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై అటవీ అధికారుల దాడులు ఆపాలి



**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**

ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే ఆపాలని ఆధార్ పార్టీజిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం అశ్వారావుపేట మండలం ఉరుములబండ గ్రామంలో దివాసి దళిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివాసీలు పలు పలు విషయాలను వెల్లడించారు. దీనిపై స్పందించిన కేశవ గౌడ్ తక్షణమే ఆదివాసీల భూములను వారికి ఇవ్వాలని, అటవీ శాఖ అధికారులు ఇలా దాడులు చేయడం సరైనది కాదన్నారు. దాడుల్లో ఓ యువకుడు తీవ్ర గాయాలై హాస్పటల్లో ఉన్నారని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ప్రాణాలు తీసే విధంగా అటవిశాఖ అధికారులు వ్యవహరించటం సరైనది కాదన్నారు. తక్షణమే ఆదివాసీలపై దాడులు ఆపాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. తాగారం రాంబాబు. కనితి సుబ్బారావు కనితే మల్లేషఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## అంబరాన్నంటిన హోలీ సంబరాలు
## చిన్న పెద్ద తేడా లేకుండా ఆడిన రంగులాట



**కోరుట్ల, ప్రభాతవార్త :**

హిందువుల వసంత కాలంలో వచ్చే హోలీ పర్వదిన సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా రంగులాటలాడుతూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు





తెలుపుకుంటూ నిర్వహించుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. పౌర్ణమి సందర్భంగా చంద్రగ్రహణం ఏర్పడడంతో పట్టణంలోని శ్రీ సాయిబాబా, అష్టలక్ష్మి, శ్రీ అయ్యప్ప స్వామి జ్ఞాన సరస్వతి మాత, శ్రీ శివ మార్కండేయ కోటి నవ దుర్గా, శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ వేణుగోపాల



స్వామి , మహాదేవ స్వామి, నగరేశ్వర స్వామి ఆలయాలతో పాటు పట్టణంలోని పలు దేవాలయాల్లో ఉదయం 7 గంటల వరకు పూజలు నిర్వహించి ఆలయాలను మూసివేశారు. ఈ సందర్భంగా పట్టణంలో చిన్న పిల్లలు రంగులు చల్లుకొని ఉత్సాహంగా గడిపారు. పలు యూనియన్లు, యువజన సంఘాల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



కట్లకుంటలో రంజాన్ నెల ఉపవాసం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో మజీద్ ఆవరణలో మొక్క నాటి ఆదర్శంగా నిలిచారు. మజీద్ కమిటీ అధ్యక్షులు ఏం డి సాదిక్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చాలా బాగుందని భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి కార్యక్రమాన్ని చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు జవీద్ హోలీ, మసూద్, నాసిర్, సలీం, ఏజెంట్ హైమద్, సయ్యద్ ముక్తార్, హైమద్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఏండి రహీం, సలహాదారు అబ్దుల్ మజీద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూతుపెల్లి చిన్న భూమయ్య, కో ఆప్షన్ షేక్ హైమద్, మాజీ ఎంపీటీసీ పల్లాల రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ముగల నరేందర్, అశోక్, కమల్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సంపూర్ణ చంద్రగ్రహణం ఆలయాలు మూసివేత

**భీమదేవరపల్లి: మార్చి 3(ప్రభాతవార్త)**

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని  మంగళవారం అర్చకులు ద్వారాబంధనం చేశారు. చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రాతక్కాల పూజ, మహా నివేదన అర్పించి భక్తులకు తాత్కాలిక దర్శనాలను నిలిపివేయడం జరిగిందని ఆలయ ముఖ్య అర్చకులు రాంబాబు తెలిపారు. తిరిగి బుధవారం  ఉదయం ప్రాతక్కాలం దేవాలయం అంత శుద్ధి చేసి సంప్రోక్షణ అనంతరం భక్తులకు తిరిగి స్వామివారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందన్నారు. వృద్ధులు, కొత్త దంపతులు, గర్భిణీ స్త్రీలు గ్రహణం రోజు ఇంట్లోనే ఉండి స్వామివారిని నమస్కరించుకుంటూ వేడుకుంటూ ధ్యాన పూర్వకంగా ఉంటే మంచిదని తెలియజేశారు. గ్రహణం రోజు ఇండ్లపై గరక గాని దర్బాగాని వేసుకుంటే గ్రహణ దోషమంతా పోయి ఇల్లంతా



శుద్ధవుతుందన్నారు. దైవ రూపేనా, కాలక్రమేనా ఈ గ్రహణాలు రావడం జరుగుతుందని, దైవభక్తి, దానాలు చేసే వారికి ఎలాంటి దోషాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, భద్రయ్య, వినయ్ శర్మ, రమేష్ శర్మ, శ్రీకాంత్ ,శ్రావణ్, సందీప్, సిబ్బంది శ్రీధర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో వర్కింగ్ జర్నలిస్టుల ఘన హోలీ సంబరాలు

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు హోలీ పండుగను ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. సహజ సిద్ధమైన రంగులతో ఒకరినొకరు అభినందించుకుంటూ స్నేహభావం, ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. విభిన్న రంగుల మధ్య సఖ్యతా సందేశాన్ని పంచుతూ, కలిసిమెలిసి ముందుకు సాగుదామనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గన్ను సంతోష్ కుమార్, దుంపల మహేందర్ రెడ్డి, సామల సూర్య ప్రకాష్, మాలోతు దేవ్ సింగ్, రంగు శ్రీధర్, కొమ్ముల సతీష్ కుమార్, మంత్రి రమేష్ బాబు, తుడుం



రవీందర్, మంత్రి వెంకటేశ్వర్లు, కాళేశ్వరపు నర్సయ్య, బాసని నాగభూషణం, తుడుం క్రాంతి కుమార్, కొత్తపల్లి నవీన్ కుమార్, మునుకుంట్ల వేణు, బత్తుల కార్తీక్, మామిడి ప్రమోద్ కుమార్, బాసని మల్లికార్జున్, కొడిమాల రాజేందర్, బాసని బాలకృష్ణ, ఎండి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా ఈ హోలీ సంబరాలు నిలిచాయని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## రోడ్డెక్కిన మురుగునీరు

**నడికుడ, మార్చి 03 (ప్రభత వార్త):**

మండలంలోని సర్వపూర్ గ్రామంలో మురుగునీరు రోడ్డుపై పారుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. దీంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ మురుగు అక్కడే నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామంలోని చింతల రాజయ్య కిరాణం కు వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం ప్రజలు ఆ మార్గంలో తిరుగుతుంటారు. దీంతో ఇండ్లలోంచి వచ్చే మురుగునీరు సిమెంటు రోడ్డుపై ప్రవహిస్తూ ఎక్కడ మురుగు అక్కడ నిల్వ ఉంటుంది. సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే ఆ రోడ్డు బురదమయంగా మారుతుంది. దీంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారి ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సైడు కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**నడికుడ, మార్చి 03(ప్రభత వార్త )**

:ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నడికూడ మండలం కంటాత్మకూర్  గ్రామ శివారులోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద  దామెర పోలీసస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కొంక అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన బోయిని తిరుపతి (38) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు సోమవారం మధ్యాహ్నం ఆటో యూనియన్ సభ్యులతో కలిసి కంటాత్మకూర్ సమ్మక్క సారక్క గద్దల వద్ద విందు ఏర్పాటు ముగించుకొని తిరుపతి తన ఆటోత్స్ప15గ్ర2410 ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా కౌకొండ గ్రామ శివారు గుట్టల వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు మృతుని తల్లి బోయిని జానకి ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంకా అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాయంపేటలో బీజేపీ నాయకులు హోలీ సంబరాలు



**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, హోలీ పండుగ స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, గిద్దమారి సురేష్, ఉప్పురాజు, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు:.

**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 3**

ζ మండలంలో  మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు చేసుకున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో 5వ వార్డు మెంబర్ తనుగుల సునీత ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకొని  ఆనందంగా గడిపారు.. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు..



## శాయంపేటలో ఘనంగా హోలీ సంబరాలు

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త)**



:శాయంపేట గ్రామ సర్పంచ్ ఉమా రవిపాల్ ఆధ్వర్యంలో హోలీ పండుగను గ్రామ ప్రజలు అత్యంత ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో రంగుల సందడి నడుమ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా బ్యాండ్ బాజాలతో అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ఆకట్టుకుంది. యువత, వృద్ధులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీ అనంతరం మళ్లీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని సంబరాలు కొనసాగించారు. ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి హోలీ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా రవిపాల్ మాట్లాడుతూ హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పండుగ అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల మధ్య స్నేహభావం మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి రాజేందర్, ఉద్యమ నాయకులు పొడిశెట్టి గణేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముదిరాజ్ సంఘం యువ

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 3**

తిరుమలాయపల్లిచిన్న వయసులోనే తల్లిని దూరం చేసుకున్న చిన్నారులకు రిషి (12), ఆశ్రిత ( 9)చేయూత అందించిన ముదిరాజ్ యువత.. కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన చిక్కుడు రాజు భార్య చిక్కుడు సంధ్యారాణి పాప ఆశ్రిత పేరు మీద 33000 రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ మరియు 15 కేజీల ఆయిల్ కాన్ అందించిన ముదిరాజ్ సంఘం యువత ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు, యువత పాల్గొనారు.

## అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

**శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త):**

శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆనందోత్సవాలతో హోలీ

**మణుగూరు, ప్రభాత వార్త, మార్చి 03:**

మణుగూరు మండలం ప్రజలు మంగళవారం ఆనందో త్సవాలతో హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు.  ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. యువత రంగులు చల్లుకుని ఆనందంతో కేరింతలు కొట్టారు. అందరూ రంగులు పూసుకుని ఆనందం పంచుకున్నారు.  ఆయా పార్టీ ల, యూనియన్ల కార్యాలయాల్లో హోలీ సంబరాలు జరుపుకున్నారు. యువకులు, పిల్లలు ఆటా పాటలతో మాస్త్ గా ఎంజాయ్ చేశారు. మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు హోలీ పండుగ జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీ నాయకులు, యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంకుషాపూర్‌లో అగ్ని ప్రమాదం

### మూడు ఎకరాల గడ్డివాము దగ్ధం..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక రైతుకు చెందిన పశు గ్రాసం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన రైతు జనగామ రాజేష్ కు చెందిన సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలోని గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. మంటలు వేగంగా వ్యాపించడంతో గడ్డివాము మొత్తం నిమిషాల వ్యవధిలోనే మంటల్లో చిక్కుకుంది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో తనకు సుమారు రూ. 30,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు రాజేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో కష్టపడి పశువుల కోసం నిల్వ చేసుకున్న గడ్డి అంతా బూడిద కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు లేదా ఇతర గడ్డివాములకు వ్యాపించకుండా సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ సిబ్బంది సమయస్ఫూర్తిని గ్రామస్థులు అభినందించారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

# నర్సింగపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు...



**మహాముత్తారం, మార్చి 3, ప్రభాతవార్త** మహాముత్తారం మండలంలోని నర్సింగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఎన్నెం సునీత నరేష్ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, సి.సి. రోడ్ల నిర్మాణం, తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మంత్రికి వివరించారు. ముఖ్యంగా నిధుల కొరత వల్ల ఆగిపోయిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రత్యేక గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ విన్నపాన్ని సానుకూలంగా స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. నర్సింగపూర్ గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని, అభివృద్ధి పనులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. తమ విన్నపంపై తక్షణమే స్పందించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు సర్పంచ్ సునీత నరేష్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని, ఈ క్రమంలో మంత్రి సహకారం మరింత స్ఫూర్తినిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాటారం సబ్ డివిజన్ డీజే సౌండ్స్ అసోసియేషన్ ఏర్పాటు...

### అధ్యక్షుడిగా ముక్కెర వినోద్ ఏకగ్రీవ ఎన్నిక..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని డీజే ఆపరేటర్ల సంక్షేమం మరియు హక్కుల రక్షణ కోసం నూతనంగా డీజే సౌండ్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని ఏవిఎస్ కన్వెన్షన్ హాల్ లో సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల డీజే నిర్వాహకులతో భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమైక్యంగా మండలాల డీజే నిర్వాహకులు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం మరియు మల్హర్ మండలాలకు చెందిన డీజే మరియు సౌండ్ సిస్టమ్స్ యజమానులు ఈ సమావేశానికి హాజరయ్యారు. తమ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూనే ఉపాధిని కాపాడుకోవడానికి ఒక బలమైన వేదిక అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో బాధ్యతలు స్వీకరించారు అధ్యక్షులుగా ముక్కెర వినోద్ (కోర్లకుంట), ఉపాధ్యక్షులుగా పొట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంట వంశీ, కోశాధికారిగా తూర్పాటి మధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ముక్కెర వినోద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని డీజే ఆపరేటర్లందరూ ఐకమత్యంతో ఉండి, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన డీజే యూనియన్ సభ్యులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యత..

### కాటారం ఎఫ్ఆర్ఓ స్వాతి

### కాటారంలో ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం..



**కాటారం, మార్చి 3, ప్రభాతవార్త** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కాటారం అటవీ క్షేత్ర సిబ్బంది ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. వన్యప్రాణుల సంరక్షణ, ప్రకృతి సమతుల్యతలో వాటి ప్రాముఖ్య తను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాటారం అటవీ క్షేత్రాధికారిణి జె. స్వాతి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అడవులు ఉంటేనే వన్యప్రాణులు ఉంటాయని, వన్యప్రాణులు సురక్షితంగా ఉన్నప్పుడే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వన్యప్రాణుల వేట చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడటంలో ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుండి మండలకేంద్రంలోని పురవీధుల గుండా సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించి వన్యప్రాణుల రక్షణపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లు హెచ్. సురేందర్, జె. శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ ఇ. అర్చన, బీట్ ఆఫీసర్లు సంజీవ్, రాజ్ కుమార్, మోనకౌసర్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది అంజి, బాబు, మల్లయ్య, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్‌కల్చర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

### మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ, చిట్యాల అరుణ్,సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సొగల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

### 1992,93 పదో తరగతి పూర్వ విద్యార్థుల హోలీ సంబరాలు

### మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:




మెట్ పల్లి లో పదవ తరగతి ( 199293 ) పూర్వ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి (199293) బ్యాచ్ వారు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అత్యంతం హోలీ వేడుకతో సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో అత్మీయ మిత్రులు, పూర్వ విద్యార్థులు మహమ్మద్ ఆజీమ్, సుధాకర్,సంతోష్, ,వెంకటేష్, బద్రి వేణు భుమేశ్వర్, మహేష్ సత్యనారాయణ, వేణుగోపాల్,అన్నం నాగరాజ్,ప్రవీణ్, ప్రసాద్,అలీ పాల్గొన్నారు.

# మహదేవపూర్‌లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు...

**మహదేవపూర్, మార్చి 3, ప్రభాతవార్త**

ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని మహదేవపూర్ డివిజన్ మహదేవపూర్ రేంజ్ పరిధిలో మంగళవారం భారీ అవగాహన కార్యక్రమం మరియు బైక్ ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణుల ఆవశ్యకతను చాటిచెబుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెగడపల్లి రేంజ్ ఇన్‌ఛార్జ్, ఐ.ఎఫ్.ఎస్ (ట్రైనీ) అధికారి అశ్ చంద్ర శేఖర సింఘాల్ మరియు మహదేవపూర్ ఎఫ్.డి.ఓ ఎం. సందీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని, వాటిని వేటాడటం చట్టరీత్యా నేరమని ప్రజలకు వివరించారు. అడవుల సంరక్షణతోనే వన్యప్రాణుల మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహదేవపూర్ పురవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ రేంజ్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

## అధికారులు,సిబ్బందిలో స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే

.సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు



నింపాలని ఆకాంక్షి ంచారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రంగుల పండుగ హోలీ సంబరాలు మంగళవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.సభ్యులు పాల్గొని పరస్పరం రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని,సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.పాత్రికేయులు సమాజానికి అద్దంలాంటి వారు అని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు.ఇల్లంతకుంట మండల ఉమ్మడి ప్రెస్



క్లబ్ తరఫున మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,సమాజంలోసఖ్యత, శాంతి,ఐక్యత నెలకొనాలని ఆకాంక్షి ంచారు.ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణం



మోత్కూరు, మార్చి 3 ప్రభాతవార్త;

మోత్కూరు పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తుల జయజయధ్వానాలు, మంగళ వాయిద్యాల నాదంతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. ఉత్సవం సందర్భంగా స్వామివారి మూలవిగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించగా, కళ్యాణ వేదికను పుష్పాలతో అందంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. అర్చకుల మంత్రపఠనంతో జరిగిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాల్లో అపారమైన భక్తి భావాన్ని నింపింది. స్వామివారి కళ్యాణ సమయానికి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు ఆనందోత్సాహాలతో స్వామివారిని కాంక్షి ంచి కర్పూర హారతులు సమర్పించారు. గ్రహణం ఉన్న నేపథ్యంలో ఆలయ ఆచారాలను దృష్టిలో ఉంచుకొని వేదమూర్తులు కళ్యాణ మహోత్సవాన్ని చేసిన అనంతరం శాస్త్రోక్తంగా దేవతామూర్తులను ఆలయంలోకి ప్రవేశపెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రహణ కాలం ప్రారంభానికి ముందే ఆలయ ద్వారాలను మూసివేసి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేశారు. భక్తుల కోలాహలంతో ముగిసిన ఈ కళ్యాణ మహోత్సవం భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా అనిపించింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రగౌడ్, మోత్కూరు చైర్మన్ గద్దం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ కురిమిళ్ళ ప్రమీల, కొండ శోభ సోమల్లు, మొగుళ్ళ అనురాధ, ఘనగాని శైలజ నరసింహ, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్, కరుపోతుల వెంకన్న, మెంట రమణ నగేష్, కంచర్ల రామకృష్ణారెడ్డి, డాక్టర్ లక్షీ ్మ నరసింహ రెడ్డి, పైళ్ళ సోమిరెడ్డి, కమిటీ సభ్యులు అరవింద్ రాయుడు, బయ్యని రాజు, బుర్ర యాదయ్య, బుర్ర కృష్ణ, ఉయ్యాల అంజయ్య, బుర్ర నర్సయ్య, బీసు యాదగిరి, తొట్ల యాదగిరి, గుండు శీను, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లించే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని ప్రకటించింది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ కార్యాచరణపై హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ,ప్రజలకు ప్రభుత్వ సేవలు సమయపాలనతో అందేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్‌లో ఉన్న సమస్యలను 99 రోజులలో సంపూర్ణ పరిష్కారం చేయాలని,సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా చేరేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు.ప్రతి శాఖ పనితీరును వారానికోసారి సమీక్షి స్తూ, జిల్లా ల వారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక దృష్టి.

.జిల్లాలోతాగునీటి సరఫరా,రహదారి మరమ్మతులు,పాఠశాలలు, ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధి,వ్యవసాయ, సాగునీటి సమస్యల పరిష్కారం,గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార శిబిరాలువంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతికి సూచనలు అందాయి.కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి కార ్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు, గ్రామ సభలు నిర్వహిస్తామని వెల్లడించారు.'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరువ కావడమే లక్ష ్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో కారా ్యచరణకు స్పష్టమైన టైమ్‌లైన్‌తో ముందుకు సాగాలని, పనితీరులో ఎలాంటి నిరక్ష ్యం సహించబోదని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ఈ ప్రత్యేక కార్యాచరణ విజయవంతమైతే, పరిపాలనలో పారదర్శకత, వేగం పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.







# ఘనంగా హోలీ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



హోలీ పర్వదిన వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకల్లో రంగులు చల్లుకొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రహదారి గుంతలు పూడ్చివేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామములోగుంతల మయమైన రోడ్డును సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలోమంగళవారం ట్రాక్టర్ ల సాయముతోపూడ్చి వేశారు.రేపాక గ్రామానికి వచ్చే రహదారి మార్గం లో గుంతలు ఏర్పడంతో ప్రయాణికుల ఇబ్బంది దృష్టిలోపెట్టుకొని గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినట్లు ఉప సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత



నార్కెట్ పల్లి ప్రభాత వార్త మార్చి 03

మంగళవారం ఏర్పడినటువంటి కేతుగ్రస్త పాక్షి క చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాలను మూసివేశారు. మండల పరిధిలోని చెరువు గట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, గోపాలపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం, పట్టణ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీవారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, రామలింగేశ్వర ఆలయం, అయ్యప్ప దేవస్థానం, సహా ఇతర అన్ని ఆలయాలు, వివిధ గ్రామాల్లోని దేవాలయాలు గ్రహణ కాలంలో మూసివేయబడ్డాయి.గ్రహణం ప్రారంభానికి ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆచారసంప్రదాయాల ప్రకారం గ్రహణ సమయంలో దేవతా విగ్రహాలకు తెరలు వేసి, పూజా కార్యక్రమాలను నిలిపివేశారు. గ్రహణం ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణాలను శుభ్రపరిచి, సుద్ధి చేసి తిరిగి భక్తులకు దర్శనానికి నేడు ఉదయం అనుమతించనున్నారు.

# మురికి నీటిలోనే నివాసితుల నివాసం

జగిత్యాల వార్త



## అధికారుల నిరక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో దారుణ పరిస్థితి నెలకొంది.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి,కాలనీ వీధులన్నీ మురుగుమయంగా మారాయి.మురికినీరు ఇళ్లలోకి కూడా ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లపై మోకాలు లోతున మురుగునీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు నిలిచిపోయిన మురుగునీటి వల్ల వెలువడుతున్న తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు ఇళ్లలో ఉండలేకపోతు న్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.మురుగునీటిపై దోమలు,ఈగలు వాలుతుండటంతో డెంగ్యూ,మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేము పన్నులు కడుతున్నా గ్రామపంచాయతీ అధికారులకు మా కష్టాలు కనిపించడం లేదా? ఇళ్లల్లోకి మురుగునీరు వస్తుంటే ఎలా బతకాలి? శాశ్వత పరిష్కారం చూపే వరకు వదిలేది లేదు అని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ



భారీ వర్షాల సమయంలో మురుగునీరు పొంగిపొర్లిన ఘటనలు ఉన్నప్పటికీ,గ్రామంలో ఈ సమస్యకు ఇప్పటికీ మోక్షం కలగలేదు.గ్రామస్తులు పలుమార్లు ప్రజావాణి,గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకపోగా దాటి వేసి ధోరణిలో అధికారులు వ్యవహరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి కేవలం మొక్కుబడి పనులు కాకుండా డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత ని మరియు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత మరియు రాజ గౌడ్ లు మాట్లాడుతూ జిల్లా లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి మరియు ప్రజలకు



హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ పండగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ రఘువరన్ హోళీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, కలెక్టరేట్ పరిపాలనాధికారి షాదాబ్ హకీమ్, ఈడిఎం మమత, కృష్ణ, ఖాజీమ్, టీఎన్జీఓ జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిందర్, రాజేశం, సుగుణాకర్, హరిప్రసాద్, ప్రమోద్ కుమార్, మునిందర్, విక్రమ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అరుణ, ముజాహిద్ ఖాన్, నారాయణ, భాగ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో హోళీ సంబరాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్డు లోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హోళీ సందర్భంగా లక్ష్మీ గణేశునికి ప్రత్యేక అలంకరణ, పూజలు జరిపి,స్వచ్ఛమైన, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని



రంగులతో స్త్రీ,పురుషులు ఒకరికొకరు రంగులు పులుముకొని, నృ త్యాలతో, సందడి చేశారు. ఈనాటి కార్యక్రమంలో, ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్,యాదగిరి మారుతీరావు, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, భక్తులు, మాతలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం గాయత్రి మహాయజ్ఞం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



మాస పౌర్ణమి మంగళవారం సందర్భంగా జగిత్యాల లోని గాయత్రి జ్ఞాన మందిర్ యందు గాయత్రి మహా యజ్ఞము మరియు మృత్యుంజయ హోమం గురూజీ కాసం అశోక్ గుప్త పర్యవేక్షణ లో కొమురవెల్లి లక్ష్మీనారా యణ ఆధ్వర్యంలో నిర్వహించారు. 11 జంటలతో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టబత్తిన శంకర్, చింత శ్రీనివాస్, బొద్దున రాంగోపాల్ , ఎలగందుల భూమన్న, పోచమల్ల సంపత్ రంగ శంకర్ మంచు గంగారాం గడ్డమీది గంగారం పోరండ్ల ఎలగందుల రాజు, లంబ తిరుపతి, కొమురవెల్లి లక్ష్మి అధిక సంఖ్యలో మహిళ లు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

## సీనియర్ సిటిజెన్ల హోళీ సమ్మేళనం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా



శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు ఘనంగా హోళీ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పి. మధు సూదన్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లను కలిసి వారికి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం ఆవరణలో హోళీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీ తంగా వయోబేధం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హోళీ పండుగ అని అన్నారు. సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు, హోదాల వల్ల కలువని వారు కూడా కుల మతాల కతీతంగా హోళీ రోజున కలిసి పోయి వేడుకలు చేసుకుం టారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ నాయకులు పూసా ల అశోక్ రావు, ఎం. డి. యా కూబ్, కే. సత్యనారాయణ, కే గంగాధర్, నాయిని సంజీవ రావు, కొక్కుల నారాయణ,మానాల కిషన్, సింగం గంగాధర్,పబ్బా శివానందం,వొజ్జల బుచ్చి రెడ్డి, సౌడాల కమలాకర్,స్వామి,ప్రసాద్, బైరి రాధ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని దర్శించిన మహిళ కళాశాల విద్యార్థులు

### సేంద్రియ వ్యవసాయ పద్ధతులు వివరించిన ఉత్తమ రైతు మిట్టపల్లి రాములు

**బీర్‌పూర్ ప్రభాత వార:**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే మహిళ కళాశాల విద్యార్థులు సందర్శించారు. తుంగూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి రాములు గత కొన్ని సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని విషయం తెలుసుకొని కరీంనగర్ లోని ఎం.జి.జె.పి మహిళా కళాశాలకు చెందిన విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రాములుతో సంభాషించి సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలు వాటి విధివిధానాల గురించి అవగాహన పొందారు. ఉత్తమ రైతు రాములు ఏ రకమైన రసాయనాలు లేకుండా జీవమృతం, వేర్మీ కంపోస్ట్, నీమస్త్రం, దశపర్ని, కషాయం వంటివి వాడి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ రాష్ట్రంలో జిల్లాలో ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని రాములు




ద్వారా కేంద్రీయ వ్యవసాయం సంబంధించిన విషయాలు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం దొరకడం చాలా కష్టంగా ఉందని రసాయనాలతో కూడిన అహార పదార్థాలు తినడం వలన వింత వ్యాధులు ప్రబలుతున్నాయని సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాలు ఆరోగ్యానికి మంచిది అని ఆరోగ్యానికి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని రాములు తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరికి ఎటువంటి రసాయన కల్తీలు లేని ఆహార పదార్థాలు తీసుకోవాలని సేంద్రియ వ్యవసాయం మీద ప్రస్తుతం ఉన్న యువత యువ రైతులు విద్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సేంద్రియ వ్యవసాయం ద్వారానే భవిష్యత్ తరాలను ఆరోగ్యంగా ఉంచుకోగలుగుతామని తెలిపారు. వ్యవసాయ క్షేత్రం సందర్శన ద్వారా చాలా గొప్ప విషయాలు నేర్చుకుందామని భవిష్యత్ తరానికి ఉపయోగపడే సేంద్రియ వ్యవసాయం గురించి తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని రాబోయే భావితరాలకు సేంద్రియ వ్యవసాయం గొప్పతనం కచ్చితంగా వివరిస్తామని సేంద్రియ పద్ధతులను ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన టీవీ సూర్యం

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ టీవీ9 రిపోర్టర్, జగిత్యాల సిటీ ఛానల్ అధినేత టి వి సూర్యం కూతురు వివాహం ఈనెల 6 శుక్రవారం జరగనుంది కావున ఈ వివాహ కార్యక్రమానికి హాజరు కావాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి పరిణయ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణ 24వ వార్డు కు చెందిన కురిక్యాల సర్వేశ్వర్ తల్లి



కౌసల్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , వెంట కౌన్సిలర్ పవిత్ర మహేష్, సామల జమున రాజశేఖర్ , రాగుల ప్రదీప్ కుమార్, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో మంగళవారం హోలీ పండుగ సంబరాలలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు సర్పంచ్లు వార్డు మెంబర్ల తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దాపూర్ లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

*జూలపల్లి,ప్రభాతవార్త:*

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం హమాలీ



సంఘం నాయకులు,గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని,వివిధ రంగులతో ఒకరినొకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ప్రధాన వీధులు,కూడళ్లు రంగుల మయంగా మారాయి.యువత,మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

*సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలో హోలీ వేడుకలు ఘనంగా మంగళవారం



నిర్వహించారు. పిల్లలు ,పెద్దలు తారతమ్యం లేకుండా హోలీ సంబరాలను ప్రజలందరూ జరుపుకున్నారు. వాడవాడలో రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో...మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## హోలీ పండుగ వేడుకల్లో చిన్నారుల కేరింతలు

*ముస్తాబాద్ ప్రభాత వార్త.*

.పాత విభేదాలను మరచిపోయి నూతన ఆరంభానికి సంకేతంగా ప్రజలు హోలీ పండుగను జరుపుకుంటారు.అయితే ముస్తాబాద్ మండల కేంద్రంలో చిన్నారులు హోలీ పండుగ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.



## మేయర్ పరామర్శ

*కొత్తపల్లి,ప్రభాతవార్త:*

కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని



శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు,కార్యకర్తలకు మేయర్ కి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కెంచ శేఖర్, బిజెపి నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొప్పు మునీదర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## రంగుల హోలీ వైభవం ఉత్సాహంగా పండుగ

*కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా హోలీ పండుగ వైభవంగా మంగళవారం జరిగింది.ఉత్సవాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లక్షలాది మంది పాల్గొన్నారు. సాంప్రదాయక రంగులు చల్లుకుంటూ, పాటలు పాడుతూ



పిల్లలు, పెద్దలు, ముఖ్యంగా యువత ఉత్సాహంగా హోలీ నిర్వహించుకున్నారు. ముఖ్యంగా జిల్లా,మండల కేంద్రాల్లో హోలీ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. యువకులు డీజేలతో నృత్యం చేస్తూ,కుటుంబాలు సాంప్రదాయ హోలీకాలాపాలు ఆడుకున్నారు. గ్రామాల్లో మహిళలు హోలీ పాటలు పాడుతూ ఇనాములు సేకరించి రంగులు కొనుగోలు చేశారు. భద్రతా ఏర్పాట్లు పోలీసులు సీసీటీవీలు, డ్రోన్లతో పర్యవేక్షణ చేయడం, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిఘా పెట్టడంతో హోలీ పండగ ప్రశాంతంగా ముగిసింది.ట్రాఫిక్ డైవర్షన్లతో, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు..

## మేయర్ మహంకాళి స్వామిని సన్మానించిన టీడీపీ నేత అక్కపాక తిరుపతి

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*

రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు అక్కపాక తిరుపతి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కపాక తిరుపతి మాట్లాడుతూ.. మేయర్ మహంకాళి స్వామి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, గోదావరిఖని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షి ంచారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మేయర్ చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, ఇతర ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్ళకు సన్మానము

*ముస్తాబాద్ ప్రభాత వార్త..*

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో గత 5 సంవత్సరాలనుండి స్టేషన్ రైటర్ గా విధులు నిర్వహించిన కుమార్ ఎల్లారెడిపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్నాడు.కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన దేవేందర్ తంగళ్ళపెల్లికి బదిలీ అయ్యాడు.బుధవారం నుండి ముస్తాబాద్ స్టేషన్ రైటర్ గా శంకర్ బాధ్యతలు తీసుకోబోతున్నాడని ఎస్సై గణేష్ తెలిపారు.



## మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు..

కమలాపూర్: ప్రభాత వార్త:
కమలాపూర్ మండల వ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు



ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువతి, యువకులు,మహిళలు, అధికారులు ఉద్యోగులు అనేతారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు జల్లుకుంటూ అందరూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తమ సంతోషాన్ని పంచుకున్నారు.ఒకరికొకరు రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. మండల కేంద్రంలోని, వసతి గృహాల్లోని,విద్యార్థులు రంగులు జల్లుకొని ఆనందంగా హోలీ వేడుకలను ఆస్వాదించారు.

## ఆనందోత్సాహాలతో ఘనంగా హోలీ వేడుకలు.....

**జమ్మికుంటలో బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో మెగా రంగ్ హోలీ ఫెస్టివల్ సంబరాలు.....**

**చెడుపై మంచి సాధించిన విజయం హోలీ పండుగ.....**

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...**

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:
చెడుపై మంచి సాధించిన విజయం హోలీ పండుగ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు




హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోలీ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హోలీ ఉత్సవాలలో పాల్గొని యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకొని నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ రంగులు,ప్రేమ వసంతాల పండుగగా జరుపుకునే ప్రధాన హిందూ పండుగ అని అన్నారు.ఈ పండుగ దేవతలైన రాధా, కృష్ణుల శాశ్వతమైన దైవిక ప్రేమను జరుపుకుంటుందనీ అదనంగా ఈ రోజు చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందనీ తెలిపారు.హిరణ్యకశివునిపై నరసింహుడిగా విష్ణువు సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్లు, బ్రదర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రజలు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండలములో ఘనంగా హోలీ సంబరాలు.

వీణ వంక,ప్రభాత వార్త :
వీణవంక మండల కేంద్రం తో పాటు మండలములోని 26 గ్రామాల పరిధి లో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా చిన్నారులు ,యువకులు,యువతులు,మహిళలు తారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ తమ సంతోషాన్ని పంచుకొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు ,యువకులు , యువతులు, మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ కౌన్సిలర్ లను సన్మానించిన పార్టీ శ్రేణులు.....

**కేంద్ర ప్రభుత్వ నిధులతో జమ్మికుంటను అభివృద్ధి చేస్తాం... ..**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...**

జమ్మికుంట టౌన్,ప్రభాతవార్త:
జమ్మికుంట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందనశంకర్, గుర్రం కావ్యపరశురామ్ లను మంగళవారం బిజెపి పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్



పార్టీలు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలను చేదించి జమ్మికుంట మున్సిపాలిలో నలుగురు బీజేపీ కౌన్సిలర్ గెలుపొందారని, అనేకమంది కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. గెలిచిన బిజెపి కౌన్సిలర్లు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఘాటుగా ఆరోపించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో జమ్మికుంటను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఆయన పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఇల్లందకుంట మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల స్వరూప, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్లె నాగేష్, లోకిని రాజేష్, నీలం కుమార్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, యాంసాన్ని సమ్మయ్య, కన్నబోయిన బద్రి, దేవులపల్లి నవీన్, కుంభాల వెంకటరాజ్యం, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,మార్చి3,ప్రభాతవార్త:
బయ్యారం మండలం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్కలు పిలుపునిచ్చారు. మంగళవారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసిన తర్వాత అధికారికంగా భారతదేశంలో మార్చి 8ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్త్రీ, పురుష సమానత్వంకై బలమైన మహిళా పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, వెంకటమ్మ, ఉపేంద్ర, సమ్మక్క, లక్ష్మి, వినోద, సుజాత, ఐలమ్మ, సువార్త, సుజాత, అనూష, విజయ, దుర్గమ్మ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## చెల్పూర్ వాసి రాకేష్ రెడ్డికి జాతీయ స్థాయి ఉత్తమ డిఫెండర్ అవార్డు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్తమ సేవలందిస్తున్న హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ వాసి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆరె రాకేష్ రెడ్డికి



జాతీయ స్థాయి ఉత్తమ డిఫెండర్ అవార్డు లభించింది. యువ నేతాజీ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అత్యధిక సార్లు రక్తదానం చేయడం, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆరె రాకేష్ రెడ్డి కి జాతీయ స్థాయి ఉత్తమ డిఫెండర్ అవార్డును ప్రముఖ పాన్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈ నెల 8న హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ ఆడిటోరియంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ప్రముఖ సినీనటి ఆమనిలు అవార్డును అందించనున్నారు. రాకేష్ రెడ్డికి అవార్డు రావడం పట్ల విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## గూడూరు లో వన్యప్రాణి దినోత్సవ ర్యాలీ

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త
ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని అటవీశాఖ వారి



ఆధ్వర్యంలో గూడూరులో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అటవీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగించారు. వన్య ప్రాణులను కాపాడాలంటూ నినదించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అటవీ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు వన్యప్రాణులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీనివాసన్, మాధవి లతో పాటు పలువురు సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ వర్కర్లు, ఎనిమల్ ట్రాకర్లు, వాచర్లు పాల్గొన్నారు.

## కేరింతల హోలీ కేళి

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త
మండలంలో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఊరూరా వాడవాడనా చిన్నపిల్లలు మొదలు వృద్ధుల వరకు, బాలికల నుండి గృహిణుల వరకు రంగులలో మునిగితేలారు. ఆటపాటలు కేరింతలతో హోలీ కేళి సందడి కొనసాగింది. మంగళవారం చంద్రగ్రహణం కారణంగా హోలీ వేడుక ఎన్నడు జరుపుకోవాలన్న సందిగ్ధత నెలకొన్నప్పటికీ మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారమే ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఎవరికి వారు గుంపులు గుంపులుగా వీధుల్లో తిరుగుతూ రంగులు పూసుకుంటూ పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సంబరాల తర్వాత విందు వినోదాల్లో తేలియాడారు.

## డప్పులు అందజేసిన సర్పంచ్

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త
మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు ఆ గ్రామ సర్పంచ్ ధారావత్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం కొత్త డప్పులను అందజేశారు. గ్రామంలో అదే రోజు నూతనంగా మంజూరైన సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ, పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ నాగు, శోభ, రవి, రాములు, బాలరెడ్డి, మల్లయ్య, వెంకన్న, వాగ్య పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన డీసీపీ

## భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి మంగళవారం గోదావరి పుష్కర ఘాట్లను ప్రత్యక్షంగా సందర్శించారు. అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గోలివాడతో పాటు గోదావరిఖని టూ టౌన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జ్ సమీప ఘాట్లలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రత, బ్యారికేడింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్ మరియు పార్కింగ్ వసతులపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రశాంత



వాతావరణంలో పుష్కర స్నానాలు ఆచరించేలా సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని డీసీపీ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, అంతర్గం ఎసఐ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా హోలీ సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, వివిధ రంగులతో ఒకరినొకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు



తెలియజేసుకున్నారు. పట్టణంలోని ప్రధాన వీధులు, కాలనీలు, కూడళ్లు రంగుల మయంగా మారాయి. యువత, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. సంగీతం, నృత్యాలతో వాతావరణం మరింత ఉల్లాసంగా మారింది. స్నేహితులు, బంధువులు పరస్పరం రంగులు పూసుకుంటూ, స్వీట్లు పంచుకుంటూ పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. హోలీ సంబరాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను చాటుకున్నారు.

## వైద్య సేవల్లో ఆదర్శంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

### - సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవల్లో దూసుకుపోతోందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో రికార్డు స్థాయిలో 22,447 మంది అవుట్ పేషెంట్లు, 1,872 మంది ఇన్ పేషెంట్లు ఇక్కడ చికిత్స పొందారని ఆయన వివరించారు. వివిధ విభాగాల్లో కలిపి వందలాది శస్త్రచికిత్సలు నిర్వహించామని, ఇందులో 164 కంటి శస్త్రచికిత్సలు, 184 డెలివరీలు, 308 ఆరోగ్యశ్రీ సేవలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యాధునిక ల్యాబ్ పరీక్షలు, స్కాన్ సేవలతో పాటు ప్రత్యేకంగా లాప్రోస్కోపిక్, యూరాలజీ శస్త్రచికిత్సలు కూడా విజయవంతంగా చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సేవల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే లేదా సలహాలు ఇవ్వాలనుకుంటే నేరుగా తనను సంప్రదించవచ్చని డాక్టర్ శ్రీధర్ సూచించారు.

## యువత క్రీడా పోటీలలో రాణించాలి

**నేలకొండపల్లి, మార్చి3 ప్రభాతవార్త:**యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. నామవరంలో జరిగిన క్రికెట్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టును మంగళవారం ఆయన అభినం దించారు. ఈ సందర్భంగా ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని చెప్పారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని చెప్పారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన ప్రేమ్‌సాగర్ రెడ్డి

ఒదెల, ప్రభాతవార్త:



ఒదెల మండలంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద తేడా లేకుండా కలర్లు చల్లుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు ఒదెల మండలంలోని పెద్దకోమిర గ్రామంలో హోలీ వేడుకలు యువకులు ఘనంగా నిర్వహించారు. హోలీ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచ్ గోలి లింగారెడ్డి, ఉపసర్పంచ్ మూల సంపత్ రెడ్డి హోలీ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలకు కొమిర గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు

## ఆర్‌సీఓఏ సంఘంలో నూతన భోజనశాల ప్రారంభం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ఆర్‌సీఓఏ సంఘంలో నూతనంగా నిర్మించిన భోజనశాలను ప్రధాన అధికారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఫీతా కత్తిరించి ప్రారంభించిన ఈ కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన అధికారి మాట్లాడుతూ సంఘ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సదుపాయాలతో భోజనశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ భోజనశాల అందుబాటులోకి రావడంతో సభ్యులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు లభిస్తాయని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ నూతన భోజనశాల ద్వారా సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కుటుంబ వేడు కలు తదితర కార్యక్ర మాలను మరింత సౌకర్య వంతంగా నిర్వహించవచ్చని అభిప్రా యపడ్డారు. సంఘ అభివృద్ధికి సహకరించిన వారం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమం అనంతరం సభ్యులు నూతన భోజనశాలను సంద ర్శించి ఏర్పాటు చేసిన సదు పాయాలను పరిశీలించారు.



# పెద్దపల్లి వార్త



## మున్సిపల్ చైర్మన్ మల్లన్నను కలిసిన అల్లం వినోద్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌గా నూగిళ్ల మల్లన్న ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని, విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి ఆయనను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే విజ్జన్న నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ సాధించిన నేపథ్యంలో మల్లన్న చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల వినోద్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో వార్డు సభ్యునిగా, కౌన్సిలర్‌గా, వైస్ చైర్మన్‌గా సేవలందించిన అనుభవం ఉన్న మల్లన్న, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్‌గా ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాలకుర్తిలో హోలీ సంబరాలు

### పాల్గొన్న బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పాలకుర్తి మండల కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. బిజెపి మండల అధ్యక్షులు మేరుగు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. డీజే పాటలు, రంగుల కేరింతల మధ్య సాగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరికిపండ్ల రామ్, జట్పుట్ తిరుపతి, గండికోట కుమార్, కన్నం వెంకటేష్, లక్ష్మణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

## జూలపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సనత్ కుమార్ మాట్లాడుతూ కుల, మతాల కతీతంగా ఈ రంగుల పండుగ ఒక సోదర భావంతో చేసుకోవాలని అందరూ రంగురంగుల హరివిల్లుతో పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్, కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు దాడి కుమార్ యాదవ్, జూలపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరగాని సాయి గౌడ్, ఏ ఎస్సైలు లక్ష్మీనారాయణ, సులేమాన్, హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, అజీముద్దీన్, మనోహర్, ఇదే నిజం రిపోర్టర్ ఆవుల సంతోష్ యాదవ్, సుమన్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, నేరివట్ల మహేందర్, బెజ్జంకి రవి, మోదుంపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన భూసారపు సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితిని ఆర్థిక సహాయం కోరగా రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య  కూతురు మచ్చ సౌమ్యవినయ్ ప్రసాద్ హైదరాబాద్  5000 వేల నగదును వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.  రామకృష్ణ సేవాసమితి కార్యవర్గ సభ్యులు  విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ గ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పాల్గొన్నారు. రామకృష్ణ సేవాసమితి ముఖ్యులు చెట్ల రామ్ కిషన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు

## ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలు



మల్యాల/ప్రభాతవార్త

మల్యాల లో యువకులు, విద్యార్థులు, చిన్నారులు మంగళవారం హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు, పలు రంగుల తో ఒకరిపై ఒకరు ఆత్మీయతతో చల్లుకొని, స్నేహితులతో కలిసి పండుగను ఉత్సాహంగా నిర్వహించారు, అంతే కాకుండా, హోలీ సందర్భంగా ఒకరోజు ముందు సోమవారం సాయంత్రం భక్త మార్కండేయ ఆల యం ముందు కామ దహనం కార్యక్రమం నిర్వహించారు, ఆలయం, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రసాయన రహిత, సహజ పూల రంగులతో హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు,

# చొప్పదండి వార్త



## జై శ్రీరామ్,,,,,జై హనుమాన్ నామ స్మరణలతో  హోరెత్తిన గిరి ప్రదక్షణ





మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న  గిరి ప్రదక్షణ మంగళవారం 38 కి చేరింది, కొండ గట్టు దిగువ స్టేజ్ నుండి ఉదయం 6 గంటల నుంచి భక్తులు గిరి ప్రదక్షణ ప్రారంభించగా, వందలాదిమంది భక్తుల తో పాటు జగిత్యాల జిల్లా విద్యాధికారి, ఉద్యోగులు, నాయకులు విద్యార్థులు పాదయాత్రలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా జైశ్రీరామ్,,,,, జై హనుమాన్,,,,



నామస్మనులతో గిరి ప్రదక్షణ హోరెత్తింది, కార్యక్రమంలోశ్రీశ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ మాట్లాడుతూ, ప్రతి పౌర్ణమి రోజు కొండగట్టు గిరి ప్రదక్షణ చేయాలన్న సంకల్పంతో 2023 ఫిబ్రవరి 5న ప్రారంభమై, ఆధ్యాత్మికతతొ పాదయాత్ర నిరాటంకంగా సాగుతుందని, ఇప్పటికే గిరి ప్రదక్షణలో 8 వేల మంది భక్తులు పాల్గొన్నారని అన్నారు, కాగా, పాదయాత్రలో శౌర్య తేజ అనే విద్యార్థి భగవత్ నామస్మరణ, సంకీర్తనలో అసాధారణ ప్రతిభ కనబరచడంతో ఆ విద్యార్థికి జిల్లా విద్యాధికారి పెన్ను ను బహుకరించి అభినందించారు, కార్యక్రమంలో ఎస్ ఓ సత్యనారాయణ హెడ్మాస్టర్ సదాశివ్ రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు స్వామి యాదవ్ టీజీయూఎస్ అధ్యక్షులు రాజు టిఆర్టిఎఫ్ అధ్యక్షులు సురేష్ సురేందర్ రాకేష్ తోపాటు భక్తులు పాల్గొన్నారు,

# అద్దె బస్సు డ్రైవర్స్ నూతన వేతన ఒప్పందం

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త

నర్సంపేట ఎయిర్ బస్ డ్రైవర్ ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన జీతభత్యాల విషయంలో యజమానులు, డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధుల మధ్య గతంలో చేసుకున్న వేతనాల ఒప్పంద సమయం డిసెంబర్ 2025 తో ముగిసినందున నూతన ఒప్పందం చేసుకోవడానికి డ్రైవర్ యూనియన్ నాయకులు యాజమాన్యాలకు వేతనాల డిమాండ్ నోటీసు ఇవ్వగా జనవరి 2026 నుండి రెండు దఫాలుగా చర్చలు జరిగి ఫైనల్‌గా నర్సంపేట పట్టణంలో కార్మికులకు యజమాలకు మధ్య చర్చల అనంతరం మంగళవారం నూతన వేతనాల ఒప్పందం అగ్రిమెంట్ చేసుకున్నారు. పల్లె వెలుగు డ్రైవర్‌కు 15 రోజులకు వేతనం 18,500,ఎక్స్ప్రెస్ డ్రైవర్ కు 15 రోజులకు వేతనం 20,500, టెంపరరీ డ్రైవర్ కు పల్లె వెలుగు బస్సు కు ఒక రోజుకు 1250 రూపాయలు, ఎక్స్ప్రెస్ టెంపరరీ డ్రైవర్ కు ఒక్క రోజుకు 1450 రూపాయలు, దసరా పండుగ సందర్భంగా ప్రతి డ్రైవర్ కు



యజమానులు బోనస్ గా 2000 వేల రూపాయలు చెల్లించాలి,క్లీనర్ కు 15 రోజులకు వేతనం 4500 రూపాయలు చెల్లించాలి, ఇట్టి అగ్రిమెంట్ 01-01-2026 నుండి 31-12 -2028 సంవత్సరం వరకు వర్తించనున్నట్లు తెలిపారు. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ఇక నుండి ఉన్న వేతనాల పైన 10 పెంచి ఇవ్వాలని, ప్రతి నెల 10వ తారీకు లోపు యజమానులు డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి. అనంతరం డ్రైవర్ యూనియన్ కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడల్ మల్లేశం మాట్లాడుతూ ఎయిర్ బస్ డ్రైవర్స్ అందరూ తాము చేయుచున్న శ్రమకు తగిన విధంగా వేతనాలు చెల్లించాలని యాజమాన్యాలైన డిమాండ్ చేస్తూ గత కొద్దిరోజులుగా ఐక్యంగా నిలబడి సంఘటితంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాడినందుకు వారికి అభినందనలు తెలిపినారు. అలాగే తమ సమస్యలను భవిష్యత్తులో పోరాటాల ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని, తమ హక్కుల కోసం, తమ సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం కలిసికట్టుగా ఉండి పోరాడాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎయిర్బస్ డ్రైవర్ ఓనర్ యూనియన్ ఓనర్స్ లక్కం ప్రభాకర్  నాగశెట్టి ప్రసాద్ దినేష్ రవీందర్ రెడ్డి తదితరు ఓనర్లు పాల్గొన్నారు. హెయిర్ బస్ డ్రైవర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మూడే మల్లేశం,అధ్యక్షులు నల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కందికొండ రాజు ప్రధాన కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సోడ రంజిత్ కుమారు, రంజిత్, ప్రకాష్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరు డ్రైవర్లు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయ ఫంక్షన్ హాల్ కు నిర్మాణానికి సహకరించాలి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మానాల గుట్టలపై వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రజలకు, భక్తులకు సౌకర్యార్థ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడానికి దాతల సహకారం అవసరమని మానాల గ్రామ సర్పంచ్ పాపారావు అన్నారు, ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం తగిన ఇంజనీరింగ్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందని, నిర్మాణానికి వ్యయంలో దాతలు తమ వంతు సహాయాన్ని అందించాలని ఆయన కోరారు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపడుతున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి ప్రజలు దాతలు సహకరించాలని కూడా ఆయన కోరారు,

# మా సర్కార్ బడికి సాటిరాదు ఏ కార్పొరేట్ బడి

### ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత

### తల్లిదండ్రులు గ్రామస్థుల సహకారంతోనే మా బడి అభివృద్ధి

చింతపల్లి,మార్చి3,ప్రభాతవార్త:

"మా సర్కారు బడికి సాటి రాదు ఏ కార్పొరేట్ బడి" అని నినదిస్తూ మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా మండల పరిధిలోని కురంపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి తీర్చిదిద్దారు.కురంపల్లి ప్రాథమిక పాఠశాలలో 2024-25 సంవత్సరంలో కేవలం 47మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా,గత విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని 12 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లిపోగా 35 మంది మాత్రమే మిగిలారు.2025-26 విద్యా సంవత్సరంలో ట్ అడ్మిషన్లకోసం వేసవికాలంలో ముందస్తు బడిబాట నిర్వహించారు.,గ్రామస్తులు ఉదయమే ఉపాధిహామీ పనులకు వెళుతుండటంతో వారి చెంతకే వెళ్లి ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పిస్తూ నైపుణ్యంగల ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధిస్తారని తెలియజేశారు.లక్షల రూపాయలు పోసి ప్రైవేట్లో చదివించేకన్నా అన్నీ ఉచితంగా అందిస్తున్న సర్కార్ బడిలో చేరాలని కోరారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఓపెన్ ఛాలెంజ్ పేరిట తమ పాఠశాల విద్యార్థులతో ప్రైవేట్ స్కూల్ పిల్లలు తెలుగు,ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో పోటీ పడాలని పిలుపునిచ్చారు.తమ పాఠశాల విద్యార్థులకంటే బాగా చదివితే 2వేలు బహుమానం ఇస్తామని, లేదంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోషల్ మీడియా ద్వారా,బడిబాట ద్వారా చాలెంజ్ చేసి మండలంలోనే అత్యధిక అడ్మిషన్లు పొందిన పాఠశాలగా నిలిపారు ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి.

తాను వచ్చిన విద్యా సంవత్సరంలో విద్యార్థుల తల్లిదండ్రుల,గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేసి పాఠశాలలో గర్ల్స్ టాయిలెట్స్,డ్రింకింగ్ వాటర్,ర న్నింగ్ వాటర్ ఏర్పాటు చేయించి. విద్యార్థులకు ఇంగ్లీష్‌పట్ల ఎక్కువగా శ్రద్ధ తీసుకోవడం వారి స్థాయికి తగినట్లుగా జీకే ఎగ్జామ్స్ నిర్వహించి, చదువులోనే కాకుండా విద్యార్థులలో గల సాంస్కృతిక,ఆటలు,పాటతో అందరి మన్ననలు పొందామని నారాయణరెడ్డి తెలిపారు. డాన్స్ చేసుకోవడానికి స్టేజిని ఏర్పాటి చేయడం జరిగిందని,ప్రస్తుతం ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ కృషితో 20లక్షలతో కాంపౌండ్‌వాల్ నిర్మాణం పనులు జరుతున్నాయన్నారు.

2026 -27 సంవత్సరంలో కురంపల్లి గ్రామంలో ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాల పోకుండా చేస్తామని తెలియజేస్తున్నారు. ( "ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు" అనే నినాదంతో ముందుకు సాగారు,దీంతో 2025 -26 విద్యా సంవత్సరంలో 92మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలోని ఏ ప్రాథమిక పాఠశాలలో లేనంత విద్యార్థులు ఉండడం విశేషం.

అర్హత ,అంకితభావం,అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు సహ ఉపాధ్యాయులు స్థానికులను కోరారు. .మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్రభుత్వం అందించే కొలత ప్రకారం మేనుకు అదనంగా అందిస్తున్నామని తెలిపారు.

# శివ కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు

**- ఈ నెల 5 నుంచి 9 వరకు ఉత్సవాలు - 6న కళ్యాణం**

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయం అభివృద్ధి పనులు జరుగుతున్నందున పార్కింగ్ స్థలం శివార్చన వేదిక వద్ద జరిగే శివ కళ్యాణానికి యాగశాల ముస్తాబవుతోంది. ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగే ఉత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 3 రోజుల పాటు డోలోత్సవాలు నిర్వహిస్తారు. 6వ తేదీన శుక్రవారం జరిగే శివ కళ్యాణానికి భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది. 8వ తేదీ ఆదివారం స్వామివారి రథోత్సవం జరుపుతారు. శివ కళ్యాణ ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఆలయంలో నిత్య కళ్యాణం, లింగార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకాలు, అన్న పూజలను నిలుపుదల చేయనున్నారు. శివ కళ్యాణానికి ఒక రోజు ముందు గురువారం రాత్రి 11గంటల వరకు కోడె మొక్కులకు అనుమతిస్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివ కళ్యాణంకు ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి రోజున శివుడి కళ్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివ రాత్రి తర్వాత శివుని కళ్యాణం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీగా ఉంది. ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టిన రోజుగా భావించడంతో ఆ రోజు కళ్యాణం నిర్వహించరు. శివరాత్రి తరువాత కామదహనం అనంతరం శివ కళ్యాణ వేడుకలను నిర్వహిస్తారు. ఆదిదేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతోనే దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మధ బాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మధుడు భస్మం అవుతాడు. మన్మధ బాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడని శివ పురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు. కథను అనుసరించే రాజన్న ఆలయంలో శివ కళ్యాణ వేడుకలు జరుగుతాయని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు.

## వేములవాడలో పిచ్చి కుక్క బీభత్సం

25 మందిని కరిచి గాయపరిచిన పిచ్చి కుక్క

బాధితులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి దాదాపు 25 మందికి పైగా ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు.గాయపడిన వారిని వెంటనే ఏరియా



ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబీస్ నిరోధక టీకాలు మరియు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నమని అన్నారు. మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని, మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## చందుర్తి మండలంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం లో హోలీ పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి, హోలీ పండుగ సందర్భంగా చిన్న పెద్ద, యువకులు, మహిళలు హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు, మహిళలు గ్రామాల్లో హోలీ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు, చందుర్తి మండల కేంద్రంలో జరిగిన హోలీ పండుగ వేడుకల్లో గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగల్ విండో మాజీ చైర్మన్ తిప్పన శ్రీనివాస్ ఎన్నారై మోతే బాబు, రాములు నాయకులు సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, పోతరాజు నగేష్, బత్తుల కమలాకర్, లింగాల మల్లయ్య, బాశెట్టి భాస్కర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో శివ కళ్యాణోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగబోయే స్వామివారి శివ కళ్యాణోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి మంగళవారం తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. శివకళ్యాణోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సవాన్ని మరింత పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఈవో రమాదేవి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ డీఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడ నూతన డీఎస్పీ శ్రీనివాసులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బదిలీపై వచ్చిన సందర్భంగా



ఆయన వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కలిసి పూలబొకే అందజేశారు.

# వేములవాడ వార్త

## రెండు రోజుల్లోనే రుద్రంగికి శ్రీపాద ఎల్లంపల్లి నీరు

**-రైతులను చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

రుద్రంగి ప్రభాతవార్త:



రెండు మూడు రోజుల్లోనే రుద్రంగి గ్రామానికి శ్రీపాద ఎల్లంపల్లి నీళ్ళు చేరుకుంటాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎల్లంపల్లి నీటి కోసం బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడాన్ని కాంగ్రెస్ నాయకులు ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మేము రైతులమేనని, మాకు బాదలు తెలుసునని, నీటి కోసం స్థానిక ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ ను కోరడం జరిగిందని, రుద్రంగి సమస్యలు తెలిసిన వ్యక్తి ఆది శ్రీనివాస్ అని అందుకే కోట్ల రూపాయలతో రుద్రంగి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రెండు రోజుల్లో నీళ్ళు వస్తున్నాయని తెలుసుకునే ప్రెస్ మీట్ పెట్టారని, మేం మాట్లాడుతనే నీళ్ళు వచ్చాయని చెప్పుకోవడానికేనని అన్నారు. నాగారం చెరువు కు పోయే కాలువను మరమ్మత్తులు చేయించామని రెండు మూడు రోజుల్లో నాగారం, అచ్చయ్యకుంట, కలికొట సూరమ్మ చెరువులోకి నీరు చేరుతుందన్నారు. మీ ప్రభుత్వం లాగా ఎలక్షన్ల ముందు నీళ్ళు ఇచ్చి తర్వాత నిలిపివేసి రైతుల ఉసురు పోసుకునే మీ లాంటి ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, అన్న మాట నిలబెట్టుకొని రైతులకు న్యాయం చేస్తామన్నారు. గత సంవత్సరం నుండి వర్షపాతం తక్కువ నమోదు అవడం వల్ల తొందరగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని గమనించాలన్నారు. చోట మోట నాయకువు కూడ ఎంఎల్ఏ ను విమర్శించడం విడ్డూరంగా ఉందని, మీ స్థాయి అంతకాదని, ప్రతిపక్ష నాయకులు హుందాగ వ్యవరించాలన్నారు. మాకు కూడ మీకన్న ఎక్కువ మాట్లవచ్చు కాని ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని మా నాయకుడు మాకు నేర్పించాడని మండిపడ్డారు. విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని కాని విమర్శించే పద్ధతిలోనే విమర్శిస్తే అందరికి మంచిదన్నారు. అభివృద్ధిలో మాకు సహకరించాలని, మీ పార్టీ బలం కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊర్కునేది లేదని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, పల్లి గంగాదర్, పుట్కపు మహిపాల్, కొమిరె శంకర్, పిడుగు లచ్చిరెడ్డి, కట్కూరి దాసు తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న రాజన్న భీమన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త:

చిన్న కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి ఆలయాలు అనుబంధ ఆలయాలను కేతుగ్రస్తం చంద్రగహణం సందర్భంగా మంగళవారం ఉదయం 6గంటలకు మూసివేశారు. ఆలయ పుణ్యావచనం, సంప్రోక్షణ, అనంతరం ఆలయాలను రాత్రి 7గంటల 15 నిమిషాల ద్వారా తెరిచారు. ప్రదోష పూజ, మహా నివేదన తర్వాత భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు.



మంథని వార్త

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

మంథని ప్రభాతవార్త:
మంథనిలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. మంగళవారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ రంగుల హరివిల్లుల అందరి జీవితంలో ఆనందాలు ఉండాలని పేర్కొన్నారు. హోలీ వేడుక సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించినటువంటి ఆర్యాసంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నా పెద్ద తారతమ్యం మరిచి సభ్యులందరూ హోలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్ లతోపాటు వాకర్స్ రేపాల రమేష్ పోతరాజు సమ్మయ్య లక్కాకుల నాగరాజు బర్ల సంపత్, సతీష్, సత్యనారాయణ రెడ్డి, నూకల శంకర్, ఇసంపెల్లి కొమురయ్య, ఆకుల రాజబాబు, కర్రు శ్రీనివాస్, కుమార్, రవి గౌడ్, వాసు గౌడ్, సమ్మయ్య



ఎరుకల పోచయ్య కనుకుట్ల స్వామి ముత్యాల శ్రీనివాస్ ఎర్ర కిష్టయ్య బండి శ్రీనివాస్, వీర శంకర్ గౌడ్, వికే రవి, సుధాకర్ రెడ్డి, రావుల తిరుమల్, కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు, ప్రభాకర్ రెడ్డి వేల్పుల గట్టయ్య తగరం శంకర్ లాల్ మారం సత్యనారాయణ రెడ్డి వేణు విష్ణు భక్తుల రఘు ఆకుల రవి, గంధం అంజిబాబు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చందనాపూర్ గ్రామ స్వాగత తోరణా బోర్డు ఏర్పాటుపై హర్షం

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం చందనా పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో గ్రామ స్వాగత తోరణ బోర్డు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ స్వాగత తోరణ బోర్డు కొరకు కృషిచేసిన పేరాల మహేశ్వర్ రావు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మరియు సింగరేణి యాజమా న్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ స్వాగత తోరణ బోర్డు త్వరలో అధికారికంగా మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ స్వాగత తోరణ బోర్డు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత రామచంద్ర వార్డ్ మెంబర్ కుమ్మర స్వామి భోగరాజు దాబుసం పాల్గొన్నారు.

# లోవోల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకే మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

### ఏడిఈ వెంకటనారాయణ

రామగిరి ప్రభాతవార్త



గ్రామాలలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకే మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏ డి ఈ, వంగల వెంకట నారాయణ అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోనిపన్నూర్ గ్రామ పంచాయతీ పరిధి వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో రెండు నూతన 25 కే.వి మినీ ట్రాన్స్ ఫార్మర్‌లను గ్రామ సర్పంచ్ చిందం మహేష్, ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో పెరుగుతున్న విద్యుత్ లోడ్ కారణంగా తలెత్తుతున్న లో వోల్టేజ్, సమస్యలను స్థానిక ప్రజలు పన్నూర్ గ్రామ సర్పంచ్ మహేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యుత్ శాఖ ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి, ఏడీఈ వంగలవెంకటనారాయణలతో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు. నూతన ట్రాన్స్ ఫార్మర్‌ల ఏర్పాటు చేయడంతో విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, ముఖ్యంగా వేసవి కాలంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని తెలిపారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించిన, ఏ డి ఈ. వెంకటనారాయణ, గ్రామ సర్పంచ్ మహేష్,ఏ ఈ మహేందర్ రెడ్డి కి, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ భూమయ్య, లైన్ మెన్ శివప్రసాద్, జూనియర్ లైన్మెన్ ప్రభాకర్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, వన్యప్రాణుల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, మంథని రేంజ్ అధికారి వి వి నాయక్, సెక్షన్ అధికారులు నరసయ్య, అఫ్జల్, సోనీ కిరణ్, బీట్ అధికారులు రాంసింగ్, ప్రదీప్, శ్రీకాంత్, వాచార్లు కనుకయ్య, కిష్టయ్య, రవి , తదితరులు పాల్గొన్నారు.

## నాయకుని కుంట కబ్జా చేస్తున్నారంటూ ఆరోపణలు..?

### -కుంట కబ్జాను అడ్డుకున్న జిపిఓ..?

బయ్యారం, మార్చి3, ప్రభాతవార్త:
మండలంలోని బయ్యారం రెవెన్యూ పరిధిలో వెంకట్రాంపురం గ్రామ పంచాయతీలోని నాయకుని కుంట సుమారు 12ఏకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం కుంటలో మట్టిపోసి దోజర్ల సహాయంతో పూడ్చివేత పనులు సాగుతుండగా గ్రామస్థులు దానిని అడ్డుకోబోయారు. దీంతో కుట కబ్జా చేస్తున్న రైతుకు, గ్రామస్థులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బయ్యారం గ్రామ జిపిఓ ప్రభాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని పనులను నిలిపివేసినట్లు తెలిసింది. కుంటకు సంబంధించిన రెవెన్యూ భూమిగా ఆధారాలు ఏమైనా ఉంటే తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ పత్రాలను చూపించాలని రైతుకు సూచించారు. దీంతో కుంటలో పని చేస్తున్న దోజర్, ట్రాక్టర్లు పనులు నిలిపివేసినట్లు గ్రామస్థులు తెలిపారు. నాయకుని కుంట కింద సుమారు 10నుండి 15ఏకరాల వరకు రైతులు భూమి సాగు చేస్తున్నట్లు కుంటకు రెండు తూములు కూడా ఉన్నాయని వాటిని సిమెంట్‌తో పూడ్చివేశారని, గ్రామస్థుల నుండి ఆరోపణలు ఉన్నాయి. కుంట పూడ్చడం వలన కింది రైతులకు నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతాయని తమ పంట పొలాలకు నీటి సదుపాయం ఉండదని ఆరోపిస్తున్నారు. కుంట కబ్జాకు గురి కాకుండా పునరుద్ధరించాలని, లేనియెడల సంబంధిత జిల్లా అధికారులకు పిర్యాదు చేస్తామని చోక్లతండా గ్రామస్థులు, నాయకులు తెలిపారు. దీనిపై తహశీల్దార్ నాగరాజును వివరణ కోరగా నాయకుని కుంటకు సంబంధించిన వివరాలు రికార్డులలో పూర్తిగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు.

### మధ్యవర్తిత్వంతో

## కోర్టు కేసు సుఖాంతం

మహబూబాబాద్ క్రైమ్, మార్చి3, ప్రభాతవార్త:
మధ్య వర్తిత్వంతో కోర్టు కేసు సుఖాంతంగా మారింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాలోని దోర్నకల్ టౌన్‌కు చెందిన మాదా శ్రీనివాసరావు వద్ద ఖమ్మంకు చెందిన మారావత్ కిరణ్‌కు 2018సంవత్సరంలో 10లక్షలు అప్పుగా తీసుకోగా సమయానికి అప్పు తిరిగి చెల్లించకపోవడంతో మాదా శ్రీనివాస్ లీగల్ నోటీసులు పంపించాడు. దీంతో జూలై 2020లో కిరణ్ 10లక్షల రూపాయలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెక్ ఇచ్చి వడ్డీ కొంతకాలం తర్వాత చెల్లిస్తాననడంతో ఖాతాలో తగిన డబ్బు నిల్వ లేకపోవడంతో చెక్కు చెల్లింపబడలేదు. దీంతో కిరణ్‌పై శ్రీనివాస్ క్రిమినల్ కేసు దాఖలు చేశారు. కేసు విచారణ నేపథ్యంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎ.కృష్ణతేజ్ ఈ వివాదాన్ని మధ్య వర్తిత్వ కేంద్రానికి పంపించారు. న్యాయవాది చెన్న మల్లారెడ్డి ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చి పరస్పర అవగాహన కల్పించారు. అంగీకారం కుదురడంతో కిరణ్ మొత్తం ఐదు లక్షల యాభైవేల రూపాయలను శ్రీనివాస్‌కు చెల్లించాడు. దీంతో మధ్యవర్తిత్వం ద్వారా కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదం సుఖాంతం కావడంతో ఇద్దరు ఒక్కటయ్యారు. మధ్యవర్తిత్వంలో పిర్యాదుదారు న్యాయవాది సత్యనారాయణ పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా హోలీ సంబరాలు

శాయంపేట, మార్చి 3 (ప్రభాతవార్త)
:శాయంపేట గ్రామ సర్పంచ్ ఉమా రవిపాల్ ఆధ్వర్యంలో హోలీ పండుగను గ్రామ ప్రజలు అత్యంత ఉత్సాహంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో రంగుల సందడి నడుమ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా బ్యాండ్ బాజాలతో అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ఆకట్టుకుంది. యువత, వృద్ధులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీ అనంతరం మళ్లీ అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని సంబరాలు కొనసాగించారు. ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి హోలీ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా రవిపాల్ మాట్లాడుతూ హోలీ పండుగ గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పండుగ అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల మధ్య స్నేహభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి రాజేందర్, ఉద్యమ నాయకులు పొడిశెట్టి గణేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజిలు నిర్మించాలి

గార్ల, మార్చి3, ప్రభాతవార్త:
మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామం సుందరయ్య కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణిలు డిమాండ్ చేశారు. సుందరయ్య కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో కొన్ని బజార్‌లలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేయాలని, గతంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను, సంబంధిత అధికారులను కలసి వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, నారాయణ, ఉపేందర్, సాయి, అలివేలు, భాగ్యమ్మ, లక్ష్మి, మంగమ్మ, ఆరోగ్యం, బంగారమ్మ, తిరుపతమ్మ, నాగమణి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేలకుంట క్రాస్ వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ సమీపంలోని రేలకుంట క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పోలీసులు మరియు సంబంధిత శాఖల అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు సీఐ సురేష్, ఎస్సై చంద్రశేఖర్, ఆర్టీఏ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఏఈ చేతన్, నేషనల్ హైవే ఇన్‌చార్జ్ నాంచారయ్య కలిసి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి పరిస్థితులను అంచనా వేశారు. యూటర్న్ వద్ద స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, వాహనాలు మెల్లగా వెళ్లేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అలాగే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు త్వరలో చేపడతామని అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలంలో రంగుల పండగ హోలీ పండుగను మండల వ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి పిల్లలు మొదలుకొని పెద్దల వరకు వయస్సు , లింగ బేధం లేకుండా ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందబరితంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకులు యువజన సంఘాల సభ్యు లు మహిళా సంఘాలు పిల్లలు కేరింతర పడుతూ రంగులు పూసుకుంటూ అవురా అనిపించారు. గ్రహణం కారణంగా కొంతమంది రేపు హోలీ జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.

## నాగలక్ష్మి ఆలయంలో చోరీ

### వరుస దొంగతనాలతో భయాందోళనలు

### పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని వినతి

ప్రభాత వార్త ఏటూర్ నాగారం మార్చ్ 3:

మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం నాగలక్ష్మి ్మ దేవాలయం లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఆలయ తలుపులని పగలకొట్టి అందులో ఉన్న విగ్రహాలు, విలువైన వస్తువులు దొంగలించారు .విగ్రహాల విలువ సుమారు 20,000 రూపాయలు వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. వరుస దొంగతనాలతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహించాలని, దొంగతనాలకు పాల్పడిన దుండగులను త్వరిత గతిన గుర్తించి కఠిన శిక్ష విధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సహాయంగా బియ్యం అందజేత

నూతనకల్.. మార్చ్ 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన పిర్నాక్ లక్షి ్మ ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్,మాజీ వార్డ్ సభ్యులు బయ్య లింగయ్య యాదవ్, గాజుల ఉపేందర్,రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు,నాయకులు విజయ్ కుమార్,బయ్య లింగయ్య,గాజుల మల్లయ్య, సుదర్శన్,నెల్లుట్ల మల్లయ్య, గాజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు చిన్నా, పెద్దా,మహిళలు, యువతీ ,యువకులు కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా,యువతీ , యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి యువత ఉత్సాహంగా కేరింతలు కొడుతూ వేడుకలు చేసుకున్నారు. హోలీ పర్వదినంతో వీధులన్నీ రంగులమయంగా మారి సందడి వాతావరణం నెలకొంది. రంగుల కేళి హోలీ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొట్టారు.మహిళలు ,యువతులు పాల్గొని ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు హోలీ సంబరాలలో పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాలలో సర్పంచ్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## సహజ రంగులతో హోలీ వేడుకలు

సూర్యాపేట, మార్చి 3 (ప్రభాత వార్త) :

సహజ, పర్యావరణ హిత రంగులతో హోలీ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది అన్నారు.మంగళవారం హోలీ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవడం శుభపరిణామమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సహజ రంగులతో వేడుకలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పట్టణం లోని48వ వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్న, 16వ వార్డులో డా. రామమూర్తి యాదవ్, 15వ వార్డులో పిల్లల భవాని రమేష్ నాయుడు తమ తమ వార్డు ప్రజలతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, న్యాయవాది జి. శశిధర్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎస్ఐ రాములు జన్మదిన వేడుకలు

జాజిరెడ్డిగూడెం మార్చి 03 (ప్రభాత వార్త):

అర్వపల్లి ఏఎస్ఐ మేకల రాములు జన్మదిన వేడుకలను కాలనీవాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. రాములు ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో మరింత ఉన్నతస్థాయిలో కొనసాగాలని స్థానికులు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పులిచర్ల ప్రభు యాదవ్, తాడూరి యాదగిరి, రాయవరపు గోపి, పులిచర్ల అఖిల్ యాదవ్, మహిళ కానిస్టేబుల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తుంగతుర్తి . మార్చి 3. ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టి .పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో సూర్యాపేట ,తుంగతుర్తి నియోజక వర్గాల ఆర్ఎంపీ , పి ఎంపీలు టి పి సి సి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి గ్రామీణ వైద్యుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టి పి సి సి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 1274 విడుదల చేసి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చుటకు నిర్ణయించారని, 104,108 అంబులెన్స్ లో ప్రాక్టికల్స్ పూర్తి చేయించి శిక్ష పూర్తి అయిన వారికి పరీక్షలు నిర్వహించి కమ్యూనిటీ పారామెడికల్ సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు .కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో శిక్షణ ఆగిపోయిందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టారని అన్నారు.

# ధర్మపురి వార్త

## చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయం మూసివేత

ధర్మపురి,ప్రభాతవార్త:



చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని మంగళ వారం ఉదయం 9 గంటలకు అర్చకులు, అధికారులు మూసి వేశారు. అంతకు ముందు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజల అనంతరం ప్రధాన ఆలయ ద్వారాన్ని మూసి వేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ పూజల అనంతరం భక్తులకు దర్శనం ఉంటుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్, పలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి, హోలీ సంబరాన్ని పురస్కరించుకొని చిన్న చిన్న లో పెద్దలు, యువకులు, నేచురల్ రంగులతో ఆటలు పాటలతో ఊరువాడ తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకున్నారు.

## దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా మహేంద్ర చార్య

పెగడపల్లి, ప్రభాతవార్త:



దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గా మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన అర్చకులు నాగరాజు మహేంద్ర చార్య ను ఎన్నుకున్నట్లు అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ స్వామి తెలిపారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అర్చకుల సమావేశంలో సుమారు మూడు వందల మంది అర్చకులు సమావేశంలో పాల్గొనగా రాష్ట్ర కన్వీనర్‌గా మహేంద్ర చార్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్ర చార్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనర్‌గా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అర్చక ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి,కొండగట్టు ఆలయ పూర్వ అర్చకులు మారుతి స్వామి పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుడి డోలోత్సవం

▶ కోనేరులోకి తరలివచ్చిన భక్తజనం

▶ క్షేత్రంలో భక్తుల సందడి

ధర్మపురి, ప్రభాతవార్త:









ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మరో ప్రధాన ఘట్టమైన శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామి డోలోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం బ్రహ్మ పుష్కరణి ( కోనేరు) లో వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా స్వామివార్ల తెప్పోత్సవం, డోలోత్సవ కార్యక్రమాలను సాయంత్రం వేళలో నిర్వహిస్తుండగా చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 6 గం.నుండి 7 గం.వరకు కేవలం డోలోత్సవం మాత్రమే నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులతో పాటు, స్థానిక భక్తులు ఉదయం 6 గం.కు ముందే కోనేరులోకి వెళ్ళగా కోనేరు అంతా భక్తులలో నిండిపోయింది. దేవాలయం నుండి స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ అధికారులు, అర్చకులు, పాలక మండలి సభ్యులు కలిసి ప్రత్యేక పల్లకిపై ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకువచ్చారు. డోలోత్సవంలో భాగంగా కోనేరు మండపం పైన గల ఊయలపై స్వామివారిని అశీనులను చేయగా, అర్చకులు, వేదపండితులు స్వామి వారికి మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్తూ, మండపం పైన ఉన్న స్వామివారి పై బుకాగులాలు చల్లుతూ, దర్శించుకున్నారు. అనంతరం స్వామివారు ఊరేగింపుగా ఇసుక స్తంభం వద్దకు ఊరేగింపుగా వెళ్లగా, ఇసుక స్తంభం వద్ద గల వేదికపై ఆశీనులను చేసి, మరోసారి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. తిరిగి స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్ఐలు మహేష్, రవీందర్ కుమార్ లతో పాటు సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యానికి ప్రతీక హోళీ

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే హోళీ సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హోళీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. హోళీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. హోళీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖ శాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. హోళీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో కామదహనం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతాల్లో హోలీకా దహనమని, మన ప్రాంతంలో కామదహనంను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రజలు సురక్షితంగా పర్యావరణహితం హోళీ వేడుకలను జరుపుకోవాలన్నారు.

# వేములవాడ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ డీఎస్పీగా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. నేరస్తులు, రౌడీ షీటర్లపై నిఘా ఉంచి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

# అక్కడ యుద్ధం.. ఇక్కడ భయం.

ప్రభాతవార్త కోనరావుపేట:



ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం గల్ఫ్ కుటుంబాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. ప్రస్తుతానికి భయమేం లేదని, అక్కడి వాళ్ళు చెబుతున్నా యుద్ధం తీవ్ర రూపం దాల్చడంతో ఎప్పుడేం జరుగుతుందో నని భయపడుతున్నారు. అమెరికా, ఇజ్రా యెల్ సంయుక్తంగా ఇరాన్ పై ద డులు చేస్తుండటం.. ఇరాన్ కూడా మిడిల్ ఈస్ట్ లోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతి దాడులకు పాల్పడటంతో యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రసార సాధనాలు, సామా జిక మాధ్యమాల్లో యుద్ధంపై వస్తున్న వార్తలు కూడా ఆందోళన పెంచుతున్నాయి. యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్ గగనతలాన్ని మూసివేశారని యూఏఈ ఖతర్ ఐరాన్ అణుయుద్ధలనుపునర్నిచ్చెస్తోం దంటూ దేశంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులకుపాల్పడుతున్నాయి. ఈ దాడుల్లో ప్రాణనష్టం కూడా సంభవించింది. ఇరాన్ ను నాశనం చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, బెహరాన్, ఐతర్, జోర్డాన్, కువైట్ చేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేస్తోంది. కువైట్ తదితర దేశాల్లోనూ విమాన రాకపోక లకు అంతరాయం ఉంటుందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు ప్రకటనలు చేశాయి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లో బాంబు పేలినట్లు పలువురు అంటున్నారు దుబాయిలో కొన్ని ప్రాంతాల్లో అలర్ట్ గా ఉండాలంటూ ప్రకటనలు చేస్తున్నారు సైరన్ ముగిస్తే రూముల నుండి బయటకు రావాలని దుబాయ్ ప్రభుత్వం ఆదేశించిందిరూ గల్ఫ్ దేశాల్లోజిల్లాకు చెందిన లక్షల మందికి పైగా ఉద్యోగులుగా, కార్మికులుగా పని చేస్తున్నారు. యుద్ధ వాతావరణం నెలకొనడంతో అక్కడ ఏం జరుగుతుందో అని వలసజీవుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై గల్ఫ్ కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గల్ఫ్ లో ఉన్న కార్మికులు భయంతోనే లేదని చెప్తున్నారు కానీ వారి కుటుంబీకులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంతో గురవుతున్నారు ప్రభుత్వం వెంటనే గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని ఎలాంటి ప్రామినష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని గల్ఫ్ బాధితుల కుటుంబీకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అత్యవసర సేవలు అందుతున్నాయి

మహేష్, కొనరావుపేట ( దుబాయ్)

దుబాయ్ లో యుద్ధం కారణంగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి కానీ అత్యవసర సర్వీసులు అన్ని పనిచేస్తున్నాయి బాంబుల శబ్దం వినబడుతుంది కానీ మన తెలంగాణ వాళ్లకు ఎలాంటి నష్టం జరగలేదు దుబాయ్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నది

# కన్నపూర్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**■ పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని కన్నపూర్ గ్రామంలో హోలీ పండుగ సంబరాలు మిన్నంటాయి. వసంత పంచమి వేళ ప్రకృతి రంగులను పులుముకున్నట్లుగా, గ్రామ యువత ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ పాల్గొని యువతలో నూతనోత్సాహాన్ని నింపారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని ప్రజలందరూ ఒకచోట చేరి హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగామాజీ మంత్రి జీవన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు కన్నపూర్ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో యువత ముందుండాలని ఆయన సూచించారు. ఈ వేడుకలో గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో యువతీయువకులు పాల్గొన్నారు.



# జగిత్యాల రూరల్ గ్రామాలలో అంబరాన్నింటిన హోలీ సంబురాలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో హోలీ పండుగతో హోరెత్తాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, డప్పు చప్పుళ్లకు నృత్యాలు చేస్తూ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. హ్యాపీ హోలీ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, యువకులు ప్రధాన కూడళ్లలో సందడి చేశారు. మహిళలు, పిల్లలు హోలీ వేడుకను ఎంతో ఘనంగా, ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు కుటుంబ సమేతంగా పండుగలో పాల్గొని, ఒకరికొకరు రంగులు పూసుకున్నారు చిన్నపిల్లలు పిచ్కారీలతో రంగు నీళ్లు చల్లుకుంటూ ఆనందించారు. పాత విభేదాలను మర్చిపోయి, అందరూ కలిసి రంగుల పండుగను జరుపుకున్నారు. హోలీకా దహన్‌తో మొదలైన ఈ ఉత్సవాలు, రంగుల ఆటతో గ్రామీణ వాతావరణాన్ని ఉల్లాసంగా మార్చేశాయి.